# ఉపయోగపడే జ్ఞానపరమైన సంక్షిప్త వ్యాసాలు


- నుఖ్బాలు లేని ఒక ఉపన్యాసం
- షియాలు వేరే ఖుర్ఆన్ ను విశ్వసిస్తారా?
- షియాలు జమాఅత్ తో తరావీహ్ ఎందుకు చదవరు?
- దైవప్రవక్త(స.అ) యొక్క ఈ పన్నెండు ఉత్తరాధికారులెవరు?
- దైవప్రవక్త(అ.స) యొక్క అహ్లెబైత్(అ.స) పట్ల విధేయత ఎందుకు చూపాలి?
- సహాబీయులందరూ న్యాయమూర్తు మరియు సత్యవంతులేనా?
- దైవప్రవక్త(స.అ) ఎవరినైనా ఉత్తరాధికారిగా నియమించారా?
- ఎందుకని షియా అన్న పేరు?

# ఉపయోగపడే జ్ఞానపరమైన
# సంక్షిప్త వ్యాసాలు

# విషయసూచిక


నుఖ్తాలు లేని ఒక ఉపన్యాసం ....................................................................1

షియాలు వేరే ఖుర్ఆన్ ను విశ్వసిస్తారా? .................................................... 8

షియాలు జమాఅత్ తో తరావీహ్ ఎందుకు చదవరు?.....................................15

దైవప్రవక్త(స.అ) యొక్క ఈ పన్నెండు ఉత్తరాధికారులెవరు? ............................22

దైవప్రవక్త(అ.స) యొక్క అహ్లెబైత్(అ.స) పట్ల విధేయత ఎందుకు చూపాలి? ........27

సహాబీయులందరూ న్యాయమూర్తు మరియు సత్యవంతులేనా?.........................35

దైవప్రవక్త(స.అ) ఎవరినైనా ఉత్తరాధికారిగా నియమించారా?..........................43

ఎందుకని షియా అన్న పేరు? ....................................................................50

**దైవప్రవక్త(స.అ) ఉల్లేఖనం:**

**“నేను విజ్ఞత మరియు జ్ఞానం యొక్క గృహాన్ని, అలీ ఆ గృహం యొక్క ద్వారము!”[1]**

# నుఖ్తాలు[2] లేని ఒక ఉపన్యాసం

హ్జ్రత్ అలీ ఇబ్నె అబీతాలిబ్(అ.స) యొక్క విస్తృతమైన జ్ఞానం, విజ్ఞత మరియు వివేకం, వాక్ నైపుణ్యం ముస్లిముల అన్ని వర్గాల వివేకుల దృష్టిలో ప్రసిద్ధి చెందినది, వివిధ శాస్త్రములపై వారి పరిపూర్ణ జ్ఞాన మరియు అల్లాహ్ ప్రసాదించిన సామర్థ్యం యొక్క ఉదాహరణ ఈ స్వతస్సిద్ధమైనది ఉపన్యాసము. ఇది (అరబీ లేఖనంలో) ఎటువంటి నుఖ్తా లేకుండా ఉపన్యాసించబడింది!!

**ఇమామ్ అలీ(అ.స) యొక్క నుఖ్తాలు లేని ఉపన్యసం:**

الْحَمْدُ للهِ الْمَلِکِ الْمَحْمُودِ، الْمَالِکِ الْوَدُودِ، مُصَوِّرِ کُلِّ مَوْلُودٍ، وَمَوْئِلِ کُلِّ مَطْرُودٍ، وَسَاطِحِ الْمِهَادِ، وَمُوَطِّدِ الأَطْوادِ، وَمُرْسِلِ الأَمْطَارِ، وَمُسَهِّلِ الأَوْطَارِ، عَالِمِ الأَسْرارِ وَمُدْرِکِهَا، وَمُدَمِّرِ الأَمْلاَکِ وَمُهْلِکِهَا، وَمُکَوِّرِ الدُّهُورِ وَمُکَرِّرِهَا، وَمُوَرِّدِ الأُمُورِ

1. సహీహ్ అల్ తిర్మిజీ, మిస్ర్ ఎడిషన్, కితాబుల్ మనాఖిబ్, భాగం5, పేజీ637, హదీస్3723.

2. అరబీ భాషలో కొన్ని అక్షరముల పైనా మరియు క్రిందా చుక్కలు పెడతారు వాటిని నుఖ్తా అంటారు.

وَمُصَدِّرِهَا، عَمّ سماءه، وَكَمّل رُكَامَهَ وَهَمَلَ، وَطَاوَعَ السّؤالَ وَالأَمل، وَأَوْسَعَ الرّمْلَ وَأَرْمَلَ، أحمده حمداً ممدوداً، وأوحده كما وحد الأواه، وهو الله لا إله للأمم سواه، ولا صادع لما عدل له وسواه، أَرْسَلَ مُحَمّداً عَلَماً للإِسْلاَم، وَإِماماً للْحُكّام، مُسَدّداً للرُّعاعِ، ومعطل أحكام ود وسواع، أعلم وعلم، وحكم وأحكم، وأصل الأصول، ومهد وأكد الموعود وأوعد، أوصل الله له الإكرام، وأودع روحه الإسلام، ورحم آله وأهله الكرام، ما لمع رائل وملع دال، وطلع هلال، وسمع إهلال.

اعْملُوا رَحمكُمْ اللهُ أَصْلَحَ الأَعْمَالِ، وَاسْلُكُوا مَصالِحَ الْحَلاَلِ، وَاطْرَحُوا الْحَرامَ وَدَعُوهُ، وَاسْمَعُوا أَمْرَ اللهِ وَعُوهُ، وَصِلُوا الأَرْحَامَ وَرَاعُوها، وَعَاصُوا الأَهْواءَ وَارْدَعُوها، وصاهروا أهل الصلاح والورع، وصارموا رهط اللهو والطمع، ومصاهركم أطهر الأحرار مولداً، وأسراهم سؤدداً،

وأحلامكم مورداً، وها هو أمّكم وحل حرمكم مملكاً عروسكم المكرّمة، وما مهر لها كما مهر رسول الله أم سلمه، وهو أكرم صهر أودع الأولاد، وملک ما أراد، وما سهل مملكه، ولا هم ولا وكس ملاحمه ولا وصم، اسأل الله حكم أحماد وصاله، ودوام إسعاده، وأهلهم كلا إصلاح حاله، والأعداد لمآله ومعاده، وَلَهُ الْحَمْدُ السّرْمَدُ، وَالْمَدْحُ لِرَسُولِهِ أَحْمَدَ(ص).

**అనువాదం:** ప్రశంసలన్నీ కేవలం అల్లాహ్ కే తగినవి, ఆయన ప్రశంసాత్మకమైన సర్వాధికారి, దయగల ప్రభువు, జన్మించే ప్రతీ రూపాన్ని సృష్టించే వాడు, బాధితులందరికి ఆశ్రయం, నేలను పరచినవాడు, పర్వతాలను భూమిపై

బలిష్ఠముగా నిలబెట్టినవాడు, వర్షాన్ని కురిపించేవాడు, కోరికలను నెలవేర్చేవాడు, రహస్యాలు మరియు గూఢసమాచారాలు తెలిసినవాడు, సామ్రాజ్యాలను అంతము చేసేవాడు, ఆస్తులను నాశనం చేసేవాడు, కొత్త తరాన్ని తీసుకొచ్చేవాడు, కాలాన్ని సంస్కరించేవాడు మరియు ప్రతీదానికి ఉత్పత్తి మరియు అవతరింపబడే స్థానం. ఆయన కృప మరియు ఔదార్యం నలుమూలలనా వ్యాపించి ఉంది. లోలోత్తుల్లో ఉన్న అనుగ్రహాలు మరియు ఆయన తరపు నుండి కురిసే దయావర్షం చాలు. ఆయన క్షోభచెందిన మరియు ఆయనను నమ్మిన వారి (మొరను) వింటాడు మరియు అతిగా క్షమించేవాడు. నేను ప్రశంసాత్మకమైన మరియు వర్ణణకు అర్హతగల ఆయనను చాలా ఎక్కువగా ప్రశంసిస్తాను. ఆ ఏకేశ్వరుని వైపు అభిముఖించే వారి వలే నేనూ ఆయన ఏకత్వాన్ని అంగీకరిస్తున్నాను. ఆ అల్లాహ్ తప్ప ఈ మానవాళికి ఇంకో ఆరాధ్యుడు లేడు. అల్లాహ్ బలంగా నిశ్చయించిన వాటిలో ఎంటువంటి మార్పూ జరగదు. ఆయన ముహమ్మద్(స.అ)కు, ఇస్లాం ధ్వజాన్ని(ఇస్లాం నాయకత్వాన్ని) ప్రసాదించి, పాలించేవారి నాయకునిగా చేసి మరియు వాళ్ళ అన్యాయం మరియు అక్రమాలను నిషేధించేవానిగా, (ప్రజల దృష్టిలో ఉన్న) ఉద్ మరియు సివాఅ' రెండు విగ్రహాల ప్రతిభను నిలిపివేసేవారిలా నియమించి పంపబడ్డారు. వారు విద్య మరియు శిక్షణ నేర్పారు, పరిపూర్ణ స్థాయికి చేర్చారు. వారే నీతీనియమాల మరియు సిద్ధాంతాల రీతిని ప్రారంభించి వాటిని స్థిరత్వాన్ని ప్రసాదించారు. వారు దేని గురించి అయితే శుభవార్తను ఇచ్చారో, ఆ దినం(అంతిమ దినం) గురించి తెలియజెప్పారు.

అల్లాహ్ గౌరవమర్యాదలను వారితో జోడించి వారి ఆత్మకు సంతోషాన్నీ, సంతుష్టినీ ప్రసాదించాడు. అల్లాహ్ యొక్క దయా మరియు సలామ్ కురుస్తూ ఉండాలి వారి ఇత్రత్ పై మరియు వారి గౌరవమర్యాదలకు అర్హులైన వారి

కుటుంబ సభ్యుల పై. దారి చూపించే నక్షత్రాలు మెరుస్తున్నంత వరకు, చంద్రుడి రాక ఉన్నంతవరకు, ఏకేశ్వరవాదం కలెమా(లా ఇలాహ ఇల్లల్లాహ్) యొక్క పిలుపు ఉన్నంతవరకు అల్లాహ్ మిమ్మల్ని తన రక్షణలో ఉంచుగాక!

మంచి పనులు చేయడానికి ప్రయత్నించండి, హలాల్ తరపు వెళ్ళే మార్గంతో కలిసి ఉండండి, అసమ్మతం మరియు హరామ్ నుండి దూరంగా ఉండండి, అల్లాహ్ ఆదేశం పట్ల శ్రద్ధజూపండి, బంధువులతో సంబంధాలను యథాస్థితిలో ఉంచండి మరియు వాటిని పెంచండి. ఆత్మ మనోవాంఛలను నలగద్రొక్కండి, వాటి నుండి దూరంగా ఉండడి. సజ్జనులతో మరియు ధర్మనిష్ఠ కలిగి ఉన్నవారితో కలిసి ఉండండి. ఆటపాటల, పనికి రాని సభలను మరియు అత్యాశతో కూడి ఉన్న మాటలను విడిచిపెట్టండి. మీ పెళ్ళికొడుకు స్వేచ్ఛకలిగి ఉన్న దాసులలో వంశపరంగా ఉత్తమమైన, ధర్మాత్ముడూ మరియు భాగ్యవంతుడు, అగ్రగణ్యుడు మరియు శ్రేష్ఠుడు మరియు గొప్పవంశస్థుడు. అతడు మిమ్మల్ని ప్రతిపాదించి మీ నాయకుడి మరియు సంబంధీకుల అనుమతితో మీలాంటి మంచి ఇల్లాలిని భార్యగా ఎంచుకున్నాడు, దైవప్రవక్త(స.అ) బీబీ ఉమ్మెసలమహ్(ర.అ)కు వివాహ సమయంలో ఓలిని ఇచ్చినట్టుగా ఇచ్చాడు. నిస్సందేహంగా వారు(స.అ) చాలా మంచి మరియు ప్రేమించదగ్గ అల్లుడు. తన కుటుంబ సభ్యుల కోసం చాలా కృపగలవారు. వారు తన వివాహం తన ఇష్టంప్రకారం నిశ్చయించుకున్నారు, వారు తన భార్యను ఎంచుకునే విషయంలో వారు ఎటువంటి వ్యాకులతకుగాని ఎటువంటి భ్రమలకుగాని, హఠాత్తుకుగాని గురికాలేదు. నేను అల్లాహ్ సన్నిధాన మీ కోసం కోరుకునేదేమిటంటే; ఆయనతో కలిసి ఉండే శాశ్వతమైన మేలు మరియు సౌభాగ్యాన్ని ప్రసాదించు, ఆయన అనుగ్రహాల అవతరణ ఆగకుండా అవతరిస్తూ ఉండాలి, మరియు ఆయన తన దయాకారుణ్యాలతో మనందరికి

మన స్థితిని సరిచేసుకునే మరియు పరలోకంలో మన పరిణామం పట్ల జాగ్రత్త మరియు సిద్ధం అయ్యే సామర్థ్యం మనకు కలిగించాలని. ప్రశంసలు మరియు కృతజ్ఞతలన్నీ కలకాలం కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే మరియు వర్షణ ఆయన ప్రవక్త అహ్మద్(స.అ) కొరకు.

బహుశ ఈ ప్రశంగం హజ్రత్ అలీ(అ.స) ఒకరి వివాహం సమయంలో ప్రశంగించినది అయి ఉంటుంది. లేదా ఇది స్వయంగా వారి వివాహం వేడుక లోనే ప్రశంగించి ఉండవచ్చు. దీన్ని చాలా ఉలమాలు ఉల్లేఖించారు, ఉదా: ముహమ్మద్ రిజా అల్ హకీమీ, సలూనీ ఖబ్ల అన్ అఫ్ఖిదూనీ, భాగం2, పేజీ243-246. సయ్యిల్ అల్ మూసవీ, అల్ ఖతరహ్ మిన్ బిహారు మనాఖిబి ఆలి నబీ వల్ ఇత్రహ్, భాగం2, పేజీ179. హసన్ అల్ జేల్ఫీ, ఫజాయిలు ఆలిర్రసూల్, పేజీ6.

### ఈ ఉపన్యాసంలో ఉన్న ప్రాముఖ్యత మరియు ప్రత్యేకత ఏమిటీ?

అరబీ భాష తెలిసిన వారు లేదా కనీసం ఖుర్ఆన్ చదవడం వచ్చిన వారు, అరబీ తహజ్జీ అక్షరాలలో కొన్ని అక్షరాలకు బిందువు(♦)లు ఉంటాయి, అని ఆమోదిస్తారు. ఈ అక్షరాలు ఎల్లప్పుడూ రచన మరియు ఉల్లేఖన పరంగా అరబీ భాషలో ఉపయోగబడుతూ ఉంటాయి. అవి:

ش ب تب ن ض ث ق ف غ خ ج ز ظ ذ ی

వీటి నుండి ఏ ఒక్క అక్షరాన్ని కూడా ఉపయోగించకుండా ఒక పరిపూర్ణార్థం గల లేఖనాన్ని సృష్టించడం(వ్రాయడం), సాధ్యంకాని పని. ఈ ప్రకారంగా హజ్రత్ అలీ(అ.స) అప్పటికప్పుడే స్వతస్సిద్ధమైన ఉపన్యాసం; వారు ఉపన్యాసాలన్నీ

అప్పటికప్పుడే స్వతస్సిద్ధంగానే ప్రశంగించేవారు, నిస్సందేహంగా ఇది ఒక అద్భుతం అనే చెప్పాలి!

నోట్: తాయే మర్బూతహ్ (ـة - ـه) ఈ అక్షరం మునుపటి కాలంలో బిందువులు లేకుండా వ్రాసేవారు.

**ఇలాంటి వేరే ఉపన్యాసాలు కూడా ఉన్నాయా?**

హ్రజత్ అలీ(అ.స) ఒకసారి ఇలాంటి ప్రశంసించదగ్గ ఉపన్యాసాన్ని ప్రశంగించారు ఆ ఉపన్యాసం “అలిఫ్” లేకుండా!! ప్రశంగించారు. అరబీ భాష తహజ్జీ అక్షరాలలోల నిస్సందేహంగా చాలా ఎక్కువగా ఉపయోగించబడే అక్షరం ఇది. బిందువులు లేని అక్షరాలను ఉపయోగించకుండా అర్థాలతో కూడి ఉన్న కొన్ని పదాలు వ్రాయడమే చాలా కష్టమైన పని అలాంటిది పరిపూర్ణ జ్ఞానంతో కూడి ఉన్న ఒక ఉపన్యాసం ప్రశంగించడం, అది కూడా ఆ ఉపన్యాసం కన్నా అలిఫ్ ఒక్కసారి కూడా ఉపయోగించబడని ఉపన్యాసం ఎన్నో రెట్లు సుదీర్ఘమైనదై ఉండడం!![1]

**హ్రజత్ అలీ(అ.స) ఈ అద్భుతాన్ని ఎలా చేయగలిగారు?**

హ్రజత్ అలీ(అ.స) యొక్క విస్తృతమైన జ్ఞానం మరియు వాక్ నైపుణ్యం. మరియు వారు సమయోచిత భాషణ ప్రభావితమైన ఉత్పత్తిస్థానం, దైవప్రవక్త(స.అ)తో వారికి ఉన్న సుదీర్ఘ మరియు లోతైన అనుబంధం మరియు సహవాసం, దైవప్రవక్త(స.అ) వద్దకు దైవవాణి వచ్చేది, వారు విజ్ఞత మరియు విజ్ఞానాల

1. మొహమ్మద్ బిన్ ముస్లిమ్ అల్ షాఫెయీ, కిఫాయత్ అల్ తాలిబ్, పేజీ248. ఇబ్నె అబిల్ హదీద్ మొతజిలీ, షర్హె నెహ్జుల్ బలాగహ్, భాగం19, పేజీ140.

మాలస్థానం మరి అలాంటి వారు అలీ(అ.స) కొరకు ప్రతిష్టాత్మకమైన ఉపాధ్యాయులు.

దైవప్రవక్త యొక్క ఉపదేశాలు మరియు హజ్రత్ అలీ(అ.స) వివరించిన విజ్ఞాన వెలుగులో నిజమైన ఇస్లాం వర్గం గురించి ఇంకా తెలుసుకోవాలనుకుంటే చూడండి: http://www.al-islam.org/faq

**ఖుర్ఆన్ ప్రవచనం:**

**"మేమే ఈ ఖుర్ఆన్‌ను అవతరింప జేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము"[1].**

# షియాలు వేరే ఖుర్ఆన్ ను విశ్వసిస్తారా?

షియా ముస్లిములను చాలా సార్లు ఇలా నిందిస్తూ ఉంటారు; "వీళ్ళు ఖుర్ఆన్ విషయంలో ప్రక్షిప్తాన్ని(తహ్రీఫ్) నమ్ముతారు మరియు ఖుర్ఆన్ లో మార్పులు వచ్చాయనీ, మరియు ఇవి దైవప్రవక్త(స.అ) పై అవతరింపబడిన ఆయతులని భావిస్తారనీ".

**ఇది ఏ మాత్రం నిజం కాదు**

ఇస్లామీయ చరిత్ర మొదలు నుంచి నడుస్తున్న శతాబ్ది వరకు ప్రముఖ ఇస్నా అషరీ(పన్నెండు ఇమాములను నమ్మేవారు) షియా ఉలమాల విశ్వాసం "ఖుర్ఆన్ నిస్సందేహంగా, అన్ని మార్పుల మరియు ప్రక్షిప్తం నుండి అన్ని విధాలుగా సురక్షితంగా ఉంది" అనేదే. తమ రచనలలో ఈ విశ్వాసాన్ని స్పష్టంగా వ్యక్తం చేసిన ప్రముఖ ఉలమాల కొన్ని పేర్లు ఈ విధంగా ఉన్నాయి:

1. షేఖ్ అల్ సదూఖ్(381హిజ్రీ), కితాబుల్ ఏతెఖాదాత్, పేజీ63, తహ్రాన్,1370హిజ్రీ.

2. షేఖ్ అల్ ముఫీద్(413హిజ్రీ), అవాయిలుల్ మిఖాలాత్, పేజీ55,56.

1. ఖుర్ఆన్: హిజ్ర్15:9.

3. షరీఫ్ అల్ ముర్తజా(436హి॥జీ), బ్రహుల్ ఫవాయిద్, పేజీ69, తెహ్రాన్, 1314హి॥జీ.

4. షేఖ్ అల్ తూసీ(460హి॥జీ), తఫ్సీర్ అల్ తిబ్యాన్, భాగం1, పేజీ3, నజఫ్, 1376హి॥జీ.

5. షేఖ్ అల్ తబర్సీ(548హి॥జీ), మజ్మఅల్ బయాన్, భాగం1, పేజీ1, లెబ్నాన్.

6. మొహమ్మద్ మొహ్సిన్ అల్ ఫైజ్ అల్ కాషానీ(1019హి॥జీ), అల్ వాఫీ, భాగం1, పేజీ673,674.

7. అల్ అసఫా ఫీ తఫ్సీరిల్ ఖుర్‌ఆన్, పేజీ348,

8. మొహమ్మద్ బాఖిర్ అల్ మజ్లిసీ(1111హి॥జీ), బిహారుల్ అన్వార్, భాగం89, పేజీ75.

ఈ విశ్వాసం ఈరోజు వరకు అలాగే ఉంది. మరియు ఈ శతాబ్ది ప్రముఖ ఉలమాలు "ఖుర్‌ఆన్ అన్ని రకాల ప్రక్షిప్తం నుంచి సురక్షితంగా ఉంది" అన్న విశ్వాసాన్ని నిజపరుస్తున్నారు. వారి పేర్లు:

1. సయ్యద్ మొహ్సిన్ అల్ అమీన్ అల ఆములీ(1371హి॥జీ)

2. సయ్యద్ షరఫుద్దీన్ అల్ మూసవీ(1377హి॥జీ)

3. షేఖ్ మొహమ్మద్ హుసైన్ కాషిఫుల్ గతా(1373హి॥జీ)

4. సయ్యద్ మొహ్సిన్ అల్ హకీమ్(1390హి॥జీ)

5. అల్లామా అల్ తబాతబాయీ(1402హి॥జీ)

6. సయ్యద్ రూహుల్లాహ్ అల్ ఖుమైనీ(1409హి॥జీ)

7. సయ్యద్ అబుల్ ఖాసిమ్ అల్ ఖుయీ(1413హి॥జీ)

8. సయ్యద్ మొహమ్మద్ రిజా అల్ గుల్ పాయెగానీ(1414హిజ్రీ)

ఉలమాల భారి పట్టిక నుంచి ఈ సంక్షిప్త ఉదాహారణలు ఏ మాత్రం పరిపూర్ణత్వాన్ని వ్యక్తం చేయలేవు అనే విషయం తెలిసిందే.

**కాని ఆ ఉలమాల కన్నా ముందు ఉన్న షియాలందరూ ఖుర్ఆన్ లో ప్రక్షిప్తం సంభవించింది అని నమ్మేవారు కాదా?**

ఏమాత్రం కాదు! ఉబైదుల్లాహ్ ఇబ్నె మూసా అల్ అబసీ(120-213హి) యొక్క ఒక ఉదాహారణ, ఇతను షియా వర్గానికి చెందిన ప్రముఖ ఆలిమ్, ఇతను ఇమాముల యొక్క ఎన్నో రివాయతులను ఉల్లేఖించారు, అవి “అల్ తహ్జీబ్” మరియు “అల్ ఇస్తిబ్సార్” లాంటి ప్రముఖ షియా హదీస్ గ్రంథాలలో ఉన్నాయి. వారి గురించి సున్నీ ఉలమాలలో కొందరి ఉలమాలు వచనాలను క్రింద చూడండి:

సదాచారి... వారు ఒక ప్రత్యేక షియా ఆలిమ్. “యహ్యా ఇబ్నె మాఇన్” వారిని నమ్మకమైన వారుగా భావించేవారు. “అబూహాతమ్” కూడా వారిని అంగీకారయోగ్యమైనవారు అని అన్నారు. “ఇజ్లీ” వచనానుసారం, వారు ఖుర్ఆన్ జ్ఞానం లో ప్రవీణులు.[1]

ఫిఖా, హదీస్ మరియు ఖుర్ఆన్ జ్ఞానంలో ప్రావిణ్యతగల వారు. వారి ప్రాముఖ్యత మంచితనం మరియు ధర్మనిష్ఠ, కాని వారు షియా(వర్గ) నాయకులకు చెందినవారు.[2]

1. అల్ జహబీ, తజ్కిరాతుల్ హుఫ్ఫాజ్, హైదరాబాద్, 1333, భాగం1, పేజీ332.

2. ఇబ్నె అల్ ఇమాద్ అల్ హంబలీ, షజూరాతుల్ మజ్హబ్, మిస్ర్, 1350హిజ్రీ, భాగం2, పేజీ29.

గ్రహించదగ్గ విషయమేమింటే ఒకవేళ అహ్లెసున్నత్ ఉలమాల దృష్టిలో "ఉబైదుల్లాహ్" ఖుర్ఆన్ ప్రక్షిప్తాన్ని నమ్మేవారైతే వారి యొక్క ఖుర్ఆన్ జ్ఞానాన్ని పొగిడి ఉండేవారు కాదు!!

షియా వర్గానికి చెందినవారు అయిన్నప్పటికీ "ఉబైదుల్లాహ్"ను ఎంత నమ్మదగ్గ రావీ అని భావించేవారంటే; అల్ బుఖారీ, ముస్లిం మరియు ఇతర ప్రముఖ సున్నీ ముహద్దిసీన్లు వారి వందల సంఖ్యలో రివాయత్లు తమ తమ హదీస్ గ్రంథాలలో ఉల్లేఖించారు.[1]

**కాని షియాలు ఖుర్ఆన్ కన్నా మూడొంతులు లావుగా ఉన్న "ముస్హఫె ఫాతెమా"(ఫాతెమా గ్రంథం)ను విశ్వసించరా?**

ఖుర్ఆన్ మజీద్ ఒక ముస్హఫ్ గ్రంథం, అలా అని ప్రతీ ముస్హఫ్ ఖుర్ఆన్ అవ్వాలని లేదే!! ఫాతెమా(స.అ) యొక్క ఖుర్ఆన్ అనేదే లేదు. "ముస్హఫె ఫాతెమా ఒక గ్రంథం అది హజ్రత్ ఫాతెమా(స.అ) దైవప్రవక్త(స.అ) మరణాంతరం లిఖించారు లేదా లిఖించబడింది, ఇది ఏంతమాత్రం ఖుర్ఆన్ యొక్క భాగం కాదు మరియు అల్లాహ్ ఆదేశాలలో లేదా షరా అంశాలలో దాని ఎటువంటి జోక్యమూ లేదు.

**కాని ఇప్పుడు ఉన్న ఖుర్ఆన్ ఆయాతులలో పదాలు పెంచబడ్డాయి అని ప్రస్తావించే షియా హదీసు గ్రంథాలలోల హదీసులు లేవా?**

కొన్ని సందర్భాలలో వివరణ పరంగా, పదాలు పెంచబడ్డాయి అన్న ప్రస్తావన ఉంది కాని దాంతో ఖుర్ఆన్ యొక్క అసలైన లేఖనంలో ప్రక్షిప్తం చేయలేదు, విషయాన్ని వ్యాఖ్యానించబడం జరిగింది. మరి ఇలా అని షియా సున్నీ ఇరువర్గాల

1. అఖీదతు ఇమామ్ అల్ హదీస్ అల్ బుఖారీ, సలఫీ పబ్లికేషన్స్, బర్తానియా1997, పేజీ187-189.

గ్రంథాలలో ఉంది. ఉదాహరణకు ప్రముఖ సున్నీ ఖుర్ఆన్ వ్యాఖ్యానం గ్రంథాల నుండి క్రింద కొన్ని నమూనాలను చూడండి.

ఉబై ఇబ్నె కఅబ్ ఇలా చదివేవారు: "ఓ నిర్ణిత సమయం కోసం ఏ స్త్రీలతో అయితే ముత్అహ్(అస్థిర వివాహం) చేస్తారో, మీపై విధిగా నిర్ధారించబడిన వారి ఓలి హక్కును వారికి చెల్లించండి."[1]

మరియు ఇబ్నె అబ్బాస్ కూడా ఇలాగే పఠించేవారు.[2]

ఇబ్నె కసీర్ యొక్క తఫ్సీర్ గ్రంథంలో ఒక శీర్షికలో ఇలా వివరించబడి ఉంది "పై ఉన్న ఆయత్ లో పెంచబడిన పదాలను గుర్తించడం జరిగింది అవి ఖుర్ఆన్ కు సంబంధించినవి కావు, దైవప్రవక్త(స.అ) యొక్క సహచరులు ఈ పదాలను కేవలం వివరణ మరియు వ్యాఖ్యానించే ఉద్దేశంతో మాత్రమే చదివేవారు"

ఇబ్నె మస్ఊద్(ర.అ) ఇలా ప్రవచించారు: దైవప్రవక్త(స.అ) కాలంలో మేము ఇలా చదివేవారం: ఓ ప్రవక్తా! పూర్తిగా ప్రజల వద్దకు చేర్చండి ఏదైతే మీ ప్రభువు తరపు నుండి మీపై అవతరించబడిందో; అలీ విశ్వాసులందరి స్వామి అని, ఒకవేళ ఇలా గనక చేయకుంటే మీ దౌత్యకార్యాన్ని నిర్వర్తించనట్లే".[3]

ఇక్కడ కూడా పెంచబడిన పదాలు ఖుర్ఆన్ కు చెందినవి కావు, దైవప్రవక్త(స.అ) సహచరుడైన "ఇబ్నె మస్ఊద్" ఆయత్ అవతరణ కారణాలను వివరించడానికై వ్యాఖ్యానాన్ని కూడా చదివేవారు.

---

1. ఖుర్ఆన్: నిసా4:24.

2. ఫఖ్రుద్దీనె రాజీ, మఫాతీహుల్ గైబ్(తఫ్సీరె కబీర్), బీరూత్1981, భాగం9, పేజీ53; ఇబ్నె కసీర్, తఫ్సీరుల్ ఖుర్ఆనిల్ అజీమ్, బీరూత్1987, భాగం2, పేజీ244.

3. సూరహ్ మాయిదహ్:5, ఆయత్:67 – జలాలుద్దీన్ అల్ సీవ్తీ, దుర్రుల్ మన్సూర్, భాగం2, పేజీ298.

**కాని ఇప్పుడు ఖుర్ఆన్ లో లేనటువంటి ఆ ఆయాత్ల ప్రస్తావన ఉన్న ఆ రివాయత్లను ఏమి చేయాలీ?**

షియాలు ఏ రచయిత, వ్యాఖ్యా లేదా రావీని "తప్పులు చేయరు" అని భావించరు, అందుచేతనే హదీసులతో కూడి ఉన్న ఏ గ్రంథాన్నీ తప్పులు లేకుండా సురక్షితంగా ఉందని భావించరు. తప్పులన్నింటికి దూరంగా పవిత్రంగా ఉన్న ఒకే ఒక గ్రంథం "ఖుర్ఆన్ మజీద్" మాత్రమే. సాధారణంగా ఇలాంటి హదీసులను బలహీనమైన (జెయీఫ్) హదీసులని భావిస్తారు లేదా దానిని "హదీసె ఖుద్సీ"గా నిర్ధారిస్తారు.

ఇక్కడ ఒక ఆకర్షనియమైన అంశాన్ని గ్రహించాల్సిందేమిటంటే, ఇలాంటి ఎన్నో రివాయత్లు "సహీ అల్ బుఖారీ" మరియు "సహీ అల్ ముస్లిం"లలో కనిపిస్తాయి, వాటి పరంగా ఎన్నో ఆయత్లు ఇప్పుడున్న ఖుర్ఆన్ నుండి మాయమయ్యాయి.[1]

కేవలం ఇవే కాకుండా ఎన్నో అహ్లెసున్నత్ రివాయత్లలో చెప్పబడినదేమిటంటే, ఖుర్ఆన్ లో రెండు సూరహ్ లు మాయమయ్యాయి, వాటిలో ఒకటి బరాఅత్ సూరహ్ కు సమానమైనంత సూరహ్.[2]

అహ్లెసున్నత్ యొక్క కొన్ని రివాయత్లలో ఇలా కూడా చెప్పబడి ఉంది; సూరయే అహ్జాబ్(33వ సూరహ్) సూరయే బఖరహ్(2వ సూరహ్)తో సమానంగా ఉండేది!! బఖరహ్ సూరహ్ ఖుర్ఆన్ మజీద్ యొక్క సూరహ్‌లలో అతిపెద్ద సూరహ్. సహీ అల్ బుఖారీ మరియు ముస్లింలలో అయితే ఇప్పుడు ఖుర్ఆన్‌లో దొరకని ఆయత్ల వివరణ కూడా ఉంది.[3]

---

1. అల్ బుఖారీ, అల్ సహీహ్, భాగం8, పేజీ208. ముస్లిం, అల్ సహీహ్, భాగం3, పేజీ1317.

2. ముస్లిం, అల్ సహీహ్, కితాబుజ్జకాత్, భాగం2, పేజీ726.

3. అల్ బుఖారీ, అల్ సహీహ్, భాగం8, పేజీ208.

ఇవన్నీ ఉన్నప్పటికీ, అదృష్టవశాత్తు షియాలు ఎప్పుడు కూడా అహ్లెసున్నత్ సోదరుల పై "వారు ఖుర్ఆన్ ప్రక్షిప్తాన్ని నమ్ముతారు" అని నిందించలేదు, అంతేకాకుండా మేము నిరంతరం ఈ రివాయత్లు బలహీనమైనవి లేదా తయారు చేయబడినవి అని అంటూ ఉంటాము.

**ఫలితం:**

మా విశ్వాసం; అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా(స.అ) పై అవతరింప జేసిన ఖుర్ఆన్, రెండు అట్టల మధ్య ఈనాడు ప్రజల వద్ద ఉన్న పూర్తి విధంగా అదే ఖుర్ఆన్, నిస్సందేహంగా దానికి మించి లేదు. ఎవరైనా, మేము ఖుర్ఆన్ ను దీనికి మించినది అని భావిస్తాము అంటారో అతడు అసత్యుడు.[1]

సత్యధర్మం గురించ ఇంకా తెలుసుకోవాలనుకుంటే చూడండి:

http://www.al-islam.org/faq

1. అల్ సదూఖ్, కితాబుల్ ఏతెఖాదాత్, తెహ్రాన్, 1370హిజ్రీ, పేజీ63; ఇంగ్లిష్ అనువాదం: The Shiite Creed, షియా విశ్వాసం, అనువాదం: ఎ.ఎ.ఎ ఫాయిజీ, కల్కత్తా, 1942, పేజీ85.

**అల్లాహ్ ఉపదేశం:**

**(ఓ ప్రవక్తా!) రాత్రిపూట కొంతభాగం తహజ్జుద్(నమాజ్) చెయ్యి. ఇది నీ కొరకు అదనం, త్వరలోనే నీ ప్రభువు నిన్ను 'మఖామె మహ్మూద్'కు (ప్రశంసాత్మకమైన స్థానానికి) చేరుస్తాడు.** [1]

**దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు:**

**ఎవరైతే రమజాన్ నెల రాత్రుళ్లలో స్వచ్ఛమనసుతో మరియ అల్లాహ్ నుండి పుణ్యం పొందడం కోసం రాత్రుళ్లు (నమాజ్ కోసం) నిలబడతారో, వారి మునుపటి పాపాలన్నీ క్షమించబడతాయి.** [2]

## షియాలు జమాఅత్ తో తరావీహ్ ఎందుకు చదవరు ?

సాధారణంగా అహ్లెసున్నత్ వారు రాత్రుళ్ల ప్రత్యేక నమాజ్ "తరావీహ్"ను రమజాన్ మాసంలో జమాఅత్ ద్వార నిర్వర్తించడాన్ని సున్నత్ గా భావిస్తారు. షియా ముస్లిములలో కూడా ఇలాంటి నవాఫిల్ నమాజుల ఉన్నాయి, కాని వాటిని

1. ఖుర్ఆన్: ఇస్రా17:79.

2. సహీబుఖారీ, భాగం3, పేజీ32, నెం226.

జమాఅత్ ద్వార చదవమనే ఆదేశం లేదు. షియాల ఈ చర్య దైవప్రవక్త(స.అ) యొక్క ఆదేశాలకు మరియు సున్నత్ కు పూర్తిగా అనుగుణమైనది.

అహ్లెసున్నత్ సోదరులు రమజాన్ మాసంలో ఇషాఁ నమాజ్ తరువాత, "తరావీహ్ నమాజ్"ను జమాఅత్ తో చదువుతారు. వారు నమాజ్ లో నిలబడతారు మరియు ఖుర్ఆన్ పఠనాన్ని వింటారు. అల్లాహ్ వారి స్వచ్ఛమైన అభిలాష మరియు వారి అమలుకు పుణ్యం ప్రసాదించుగాక.

కాని ఖుర్ఆన్ హకీమ్ మరియు అలాగే దైవప్రవక్త(స.అ)గానీ రమజాన్ రాత్రుళ్ల ప్రార్ధనలను జమాఅత్ ద్వార చదవమని ఆదేశించనూ లేదూ మరియు ప్రస్తావించనూ లేదు. దీనిని ముస్లిములు తరువాత స్వతహాగా ఎంచుకున్నారు.

"తరావీహ్" అన్న పదం "తర్వీహ్" అన్న పదం యొక్క బహువచనం, దీని అర్థం "ప్రతీ నాలుగు రక్అత్ల మధ్యలో ఒక చిన్న విశ్రాంతి తీసుకోవలసిన సమయం". తరువాత(కాలంలో) రమజాన్ మాసం యొక్క జమాఅత్ ద్వార చేసే ఈ నమాజులను తరావీహ్ అని పిలవడం మొదలెట్టారు.

**తరావీహ్ ను జమాఅత్ తో చదవడం, ఎప్పటి నుండి మొదలయ్యింది?**

నిజానికి అందరూ అంగీకరించిన యదార్థమేమిటంటే; రమాజాన్ మాసంలో రాత్రుళ్లు జమాఅత్ తో చేసే ఈ నమాజ్ ను మొదలెట్టిన ఘనత రెండవ ఖలీఫా హజ్రత్ "ఉమర్ బిన్ అల్ ఖత్తాబ్"కే చెందుతుంది, ఇది వారిచ్చిన ఆదేశం ద్వారానే జరిగింది.

"అబూహురైరహ్" ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: ఎవరైతే రమాజాన్ నెలలో స్వచ్ఛమనసుతో మరియు గట్టివిశ్వాసంతో అల్లాహ్ నుండి పుణ్యాన్ని ఆశిస్తూ నమాజ్ చదువుతారో వారి మునుపటి పాపములన్నీ క్షమించబడతాయి. "ఇబ్నె షహాబ్"(ఈ హదీస్ యొక్క రావీ) ఇలా అన్నారు:

## షియాలు జమాఅత్ తో తరావీహ్ ఎందుకు చదవరు?

దైవప్రవక్త(స.అ) మరణాంతరం (కూడా) జనం ఈ నఫిల్ నమాజ్ ను స్వతహాగా (ఒంటరిగా) చదువుకునే వారు, జమాఅత్ కాకుండా. మొదటి ఖలీఫా కాలం వరకు ఇలాగే ఉండేది, చివరికి రెండవ ఖలీఫా ఖిలాఫత్ కాలం యొక్క మొదట్లో కూడా(జమాఅత్ తో చదివేవారు కాదు). "అబ్దుల్ రహ్మాన్ ఇబ్నె అబ్దుల్ ఖారీ" ఇలా చెప్పారు: నేను హజ్రత్ ఉమర్ బిన్ అల్ ఖత్తాబ్ తో పాటు రమాజాన్ మాసంలో ఒక రాత్రి మస్జిద్‌కు వెళ్ళాను, ప్రజలు విడివిడిగా(చిన్నచిన్న భాగలలో) నమాజ్ చదవాడాన్ని చూశాము. కొందురు ఒంటరిగా చదువుకుంటున్నారు మరికొందరు చిన్న చిన్న గుంపులుగా. హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు: నా ఉద్దేశంలో వీళ్ళందరినీ ఒకే చోట చేర్చి ఒక ఖారీ[1] వెనక నిలబెట్టాలి. అందుకని వారు "ఉబయ్ ఇబ్నె కఅబ్" యొక్క ఇమామత్ లో జమాఅత్ ను నిలబెట్టాలి అని నిశ్చయించారు. మరలా ఒకరోజు రాత్రి రెండవసారి వారితో పాటు కలిసి మస్జిద్ కు వెళ్ళాను అక్కడ జనం ఒక ఇమామ్[2] వెనక ఇదే నమాజ్ ను చదువుతున్నారు. ఇది చూసి హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు: ఇది ఒక మంచి బిద్అత్(ధర్మంలో మార్పు). కాని వీళ్ళు చదవని ఆ నమాజ్, (ఆ నమాజ్ సమయంలో) వీళ్ళు నిద్రపోతూ ఉంటారు, ఆ నమాజ్ వీళ్ళు చేస్తున్న ఈ నమాజ్ కన్నా మంచిది. వారి ఉద్దేశం రాత్రి యొక్క చివరి సమయంలో చదివే నమాజ్ (అనగా తహజ్జుద్ నమాజ్ – నమాజె షబ్).[3]

దీనిని "బిద్అత్" అని చెప్పటానికి కారణం దైవప్రవక్త(స.అ) ఇలాంటి నవాఫిల్ నమాజ్‌ను జమాఅత్‌తో చదివేవారు కాదు మరియు అలాగే మొదటి ఖలీఫా

1. ఖుర్ఆన్‌ను పద్ధతి ప్రకారం చదివేవారు మరియు దాన్ని కంఠస్తం చేసినవారు.

2. ముందు ఉండి నమాజ్ చదివించేవారు(ఇమామె జమాఅత్).

3. సహీ బుఖారీ, భాగం3, కితాబ్32, నెం228.

హజ్రత్ అబూబక్ర్ కాలంలో కూడా జరగలేదు అలాగే రాత్రి యొక్క ఆరంభ సమయంలో కూడా కాదు, అలాగే ఇన్ని రక్అత్లు కూడా లేవు.[1]

రమాజాన్ నెల రాత్రుళ్ళలో తరావీహ్‌ను మొదలు పెట్టిన మొదటి వ్యక్తి హజ్రత్ "ఉమర్". వారు దానికోసం జనాన్ని సంగ్రహించారు మరియు వివిధ ప్రదేశాలలో దాన్ని చదివమని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రీతి రమజాన్ నెల హిజ్రీ యొక్క 14వ సంవత్సరంలో మొదలయ్యింది. వారు తరావీహ్ కోసం స్త్రీల మరియు పురుషులకు ఇమామ్‌గా ఖుర్రా(ఖుర్ఆన్ కంఠస్తులు)ను నిశ్చయించారు.[2]

### నఫిల్ నమాజ్: మస్జిదులలో జమాఅత్ తోనా లేక ఇంట్లో ఒంటరిగానా?

దైవప్రవక్త(స.అ) తాకీదు చేస్తూ ఇలా అన్నారు: నఫిల్ నమాజులను తమతమ ఇళ్ళలో చదవడం మస్జిదులలో చదవడం కన్నా మంచిది. ఇది ఇంటి యజమాని మరియు ఆ ఇంటిపై అనుగ్రహాల అవతరణకు కారణం అవుతుంది. అలాగే పిల్లలకు ఇస్లామీయ శిక్షణ మరియు ప్రోత్సాహం విషయంలో సహాయపడుతుంది.

దైవప్రవక్త(అ.స) ఇలా ప్రవచించారు: ప్రజలారా! మీరు మీ నమాజులను మరియు ప్రార్ధనలను మీ మీ ఇళ్ళల్లో నిర్వర్తించండి ఎందుకంటే మనిషి తన ఇంట్లో నిర్వర్తించేదే మంచి ఆరాధన, ఫర్జ్(వాజిబ్) నమాజులు(జమాఅత్ తో) తప్ప.[3]

---

1. ఖస్తలానీ, ఇర్షాదుస్సారీ, షర్హె సహీహ్ అల్ బుఖారీ, భాగం5, పేజీ4; అల్ నవవీ షర్హె సహీ ముస్లిం, భాగం6, పేజీ288.

2. ఇబ్నె సఅద్, కితాబ్ అల్ తబఖాత్, భాగం3, పేజీ281; అల్ సీవ్తీ, తారీఖు ఖులఫా, పేజీ138; అల్లామా అల్ ఐనీ, ఉమ్దతుల్ ఖారీ ఫీ షర్హిల్ బుఖారీ, భాగం6, పేజీ125.

3. సహీబుఖారీ, భాగం9, కితాబ్96, నెం393. నిసాయీ, సునన్, భాగం3, పేజీ162, పేజీ198.

ఒకసారి "అబ్దుల్లాహ్ ఇబ్నె మస్ఊద్" దైవప్రవక్త(స.అ)తో ఇలా ప్రశ్నించారు: ఏది మంచిది; ఇంట్లో చేసే ప్రార్ధనా లేక మస్జిదులో(చేసిన ప్రార్ధనా)? వారు(స.అ) నా ఇల్లు మస్జిద్ కు ఎంత దగ్గర ఉందో నువ్వు చూడలేదా!?. అయినా నాకు మస్జిద్ కన్నా నా ఇంట్లో ప్రార్ధన చేయడమే ఇష్టం, ఫర్జ్(వాజిబ్) నమాజులు తప్ప.[1]

"జైద్ ఇబ్నె సాబిద్" ఉల్లేఖనం: దైవప్రవక్త(స.అ) కర్జూరపు ఆకులతో ఒక్క చిన్న గది నిర్మించుకున్నారు. (ఒకరోజు రాత్రి) వారు(స.అ) తన ఇంటి నుండి బయటకొచ్చారు మరియు ఆ ప్రదేశంలో నమాజ్ చేయడం మొదలు పెట్టారు. వేరే వాళ్ళు కొందరొచ్చి దైవప్రవక్త(స.అ) వెనక నిలబడ్డారు. మరుసటి రోజు రాత్రి జనం నమాజ్ లో ప్రార్ధనలో పాల్గోవడానికి వారి(స.అ) వద్దకు వచ్చారు. కాని వారు(స.అ) ఆలస్యం చేశారు మరియు రాలేదు. అప్పుడు వాళ్ళు గట్టిగ పిలవడం మొదలెట్టారు మరియు తలుపు పై చిన్న చిన్న రాళ్ళు విసరడం మొదలెట్టారు. వారు(స.అ) కోపంగా బయటకు వచ్చి వాళ్ళకు ఇలా నచ్చజెప్పారు; "మీరు ఈ కార్యం పై బలవంతం చేస్తున్నారు, ఇది మీపై విధిగా నిర్ధారించబడుతుందేమోనని భయపడుతున్నాను. అందుకని మీరు ఈ నమాజ్ ను మీ మీ ఇళ్ళల్లో నిర్వర్తించండి, అందుకనే చెప్పాను మనిషి యొక్క మంచి నమాజ్ ఇంట్లో చదివిన నమాజ్ ఫర్జ్(వాజిబ్) నమాజ్ జమాఅత్తో తప్ప".[2]

**షియాల ఇమాములు(దైవప్రవక్త(స.అ) ఉత్తరాధికారులు) కూడా తర్వీహ్ చదివారా?**

హజ్రత్ ఇమామ్ ముహమ్మద్ బాఖిర్(అ.స) మరియు హజ్రత్ ఇమామ్ జాఫరె సాదిఖ్(అ.స)లను "రమజాన్ నెల రాత్రుళ్ళు నవాఫిల్ నమాజులను జమాఅత్

1. సుననె ఇబ్నె మాజహ్, భాగం1, పేజీ39, నెం1388.

2. సహీ అల్ బుఖారీ, భాగం7, కితాబ్83, నెం13.

తో చదవచ్చా?" అని ప్రశ్నిస్తే వారిద్దరూ సమాధానంగా దైవప్రవక్త(స.అ) ఈ హదీస్ ను సూచించారు; వారు(స.అ) ఇలా ప్రవచించారు: "నిస్సందేహంగా రమాజన్ నెల రాత్రుళ్ళలో నవాఫిల్ నమాజ్ జమాఅత తో చదవడం బిద్అత్... ప్రజలారా! నేను రమాజాన్ నాఫిలహ్ నమాజులు జమాఅత్ తో చదవనూ... నిస్సందేహంగా సున్నత్ ప్రకారంగా చిన్న ఆరాధన, బిద్అత్(సున్నత్‌కు వ్యతిరేకమైనది) అయిన పెద్ద ఆరాధన కన్నా మంచిది".[1]

అహ్లెబైత్(అ.స)కు చెందిన అయిమ్మహ్(పన్నెండు ఇమాములు) యొక్క తరావీహ్ పట్ల ఉద్దేశం ఎంత ప్రసిద్ధమైనదంటే అహ్లెసున్నత్ ప్రముఖ ఆలిమ్ దైవప్రవక్త(అ.స) మాటను సమర్ధించారు. "ఆలె రసూర్(అహ్లె బైత్) దృష్టి ప్రకారం తరావీహ్ ఒక బిద్అత్"[2]

## తరావీహ్ నమాజ్ ఇంట్లో చదివే విషయం పై అహ్లెసున్నత్ ఉలమాల అభిప్రాయం ఏమిటి?

ఇదొక మంచి పని అన్న విషయంపై ఉలమాలు ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు, కానీ దాన్ని ఇంట్లో ఒంటరిగా చదవాలా లేక మస్జిద్ లో జమాఅత్ తో చదవాలా? అన్న విషయం పై అభిప్రాయబేధం కలిగి ఉన్నారు. అల్ నవవీ(సహీ ముస్లిం గ్రంథాన్ని వ్యాఖ్యానించినవారు) రెండవ అభిప్రాయం మరియు అధిక అభిప్రాయాన్ని నమ్మే ఉలమాల పట్టికను సూచించి ఆ తరువాత ఇలా వ్రాశారు: "మాలిక్ అబూయూసుఫ్", "షాఫెయీ" ఉలమాలలో కొందరూ మరియు వేరే

1. అల్ హుర్రె ఆములీ, వసాయిల్ అల్ షియా, భాగం8, పేజీ45.

2. అల్ షౌకానీ, నైలుల్ ఔతార్, భాగం3, పేజీ50.

కొంతమంది ఉలమాలు; దానిని ఇంట్లో ఒంటరిగా చదవడమే మంచిది అని అంటారు.[1]

**సంభాషణ సారాంశం:**

"తహజ్జద్" లేదా "ఖియాముల్లైల్" (నమాజె షబ్) అనబడే రాత్రి నమాజును షియా ముస్లిములు సంవత్సరమంతా రాత్రి యొక్క చివరి భాగంలో చదువుతారు, ముఖ్యంగా రమాజాన్ మాసంలో. వారి వర్గంలో రమాజాన్ మాసంలో "తహజ్జుద్" కాకుండా వేరే నఫిల్ నమాజులు చదవడానికై ప్రోత్సహిస్తుంటారు. వీలైనంతవరకు, వీళ్ళు తమ నఫిలా నమాజులను ఇంట్లోనే చదువుతారు (మరియు ఒకవేళ మస్జిదులో చదవాల్సి వచ్చినా జమాఅత్ తో మాత్రం చదవరు). ఇలా అమలు చేసి, వాస్తవానికి వారు ఖుర్ఆన్ మరియు సున్నత్ ను అనుచరిస్తున్నారు.

సరైన ఇస్లాంను తెలుసుకోవడం కోసం విచ్చేయండి:

http://www.al-islam.org/faq

1. అల్ నవవీ, షర్హె సహీ ముస్లిం, భాగం6, పేజీ286.

**"జాబిర్ ఇబ్నె సమురహ్" ఉల్లేఖనం: నేను దైవప్రవక్త(స.అ)ను ఇలా చెబుతుండగా విన్నాను" నా తరువాత పన్నెండు నాయకులు ఉంటారు. ఆ తరువాత వారు(స.అ) ఒక వాక్యాన్న పలికాలు, నేను దాన్ని వినలేదు, మా నాన్నగారు చెప్పారు దైవప్రవక్త(స.అ) ఇలా అన్నారని: "వారందరూ ఖురైష్ (వంశానికి) చెందినవారై ఉంటారు"[1]**

**దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు:**

**"ఇస్లాం ధర్మం ప్రళయదినం వరకు సాగుతుంది మీ కొరకు పన్నెండు ఖలీఫాలతో, వారందరూ ఖురైష్ వంశానికి చెందినవారై ఉంటారు".[2]**

# దైవప్రవక్త(స.అ) యొక్క ఈ పన్నెండు ఉత్తరాధికారులెవరు ?

(చెప్పబడిన స్వభావాలు గల ఖులఫాల)ను లెక్కబడితే, సంఖ్య ఎక్కువ అవుతుంది.[3]

1. సహీ బుఖారీ(ఇంగ్లిష్) హదీస్9:329, కితాబుల్ అహ్కామ్; సహీ బుఖారీ(అరబీ), హదీస్4:165, కితబుల్ అహ్కామ్.

2. సహీ మస్లిం(అరబీ) కితాబుల్ అమారహ్(తబఅ సౌదీ అరబ్ 1980), భాగం3, పేజీ1453, హదీస్ నెం10.

3. ఇబ్నె కసీర్, అల్ బిదాయతు వన్నిహాయహ్, 6:249, సీవ్తీ, తారీఖుల్ ఖులఫహ్, పేజీ11.

**ఇబ్నె కసీర్:**

"బైహఖీ"తో ఏకాభిప్రాయం కలిగి ఉన్నవారు, హదీస్ లో చెప్పబడిన పన్నెండు ఖలీఫాలను ఉద్దేశించి, అదే క్రమంలో వరుసగా దుర్మార్గుడైన "వలీద్ ఇబ్నె యజీద్ ఇబ్నె అబ్దుల్ మలిక్" కాలం వరకు వస్తే; మనం ఉల్లేఖించింది, విమర్శలకు మరియు తిరస్కరణకు గురి చేయబడ్డవారి గురించి ఉన్న ఆ హదీసును నమ్మేవారిలో వస్తుంది. మరి ఒకవేళ మనం "ఇబ్నె జుబైర్" యొక్క ఖిలాఫత్ పదవిని "అబ్దుల్ మాలిక్" కన్నా ముందు అని అంగీకరించినట్లైతే, వారి మొత్తం సంఖ్య పదహారు అవుతుంది, వాస్తవానికి వారి సంఖ్య "ఉమర్ ఇబ్నె అబ్దుల్ అజీజ్" కన్న ముందు పన్నెండు అవ్వాలి, ఈ విధంగా "ఉమర్ ఇబ్నె అబ్దుల్ అజీజ్"కు బదులు "యజీద్ ఇబ్నె ముఆవియహ్"ను లెక్కబెట్టాలి, కానీ ఉలమాలు ఉమర్ "ఇబ్నె అబ్దుల్ అజీజ్" ఒక సత్య మరియు న్యాయమైన ఖలీఫా అన్న విషయంపై ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు.[1]

**సున్నీ ఉలమాల అభిప్రాయం ఏమిటి?**

**ఇబ్నె అల్ అరబీ:**

మేము దైవప్రవక్త(స.అ) తరువాత పన్నెండు నాయకులను లెక్కిబెట్టాము, ఈ క్రిందివారిని పొందాము:

అబూబక్ర్, ఉమర్, ఉస్మాన్, అలీ, హసన్, ముఆవియహ్, యజీద్, ముఆవియహ్ ఇబ్నె మర్వాన్ ఇబ్నె ముహమ్మద్ ఇబ్నె మర్వాన్, అల్ సఫాహ్..... ఆ తరువాత బనీ అబ్బాస్ కు చెందిన 7 ఖలీఫాలు.

1. ఇబ్నె కసీర్, అల్ బీదాయతు వన్నిహాయహ్, 6:249-250.

ఒకవేళ మేము వారి నుండి లెక్కప్రకారం పన్నెండును ఖలీఫాలనే చూసినట్లైతే మేము కేవలం "సులైమాన్" వరకు మాత్రమే చేరుతాము. ఒకవేళ మేము దాని వాచ్యార్థమును చూసినట్లైతే వారిలో కేవలం ఐదుగురే ఉన్నారు; నాలుగు "ఖులఫాయే రాషిదీను"లు మరియు "ఉమర్ ఇబ్నె అబ్దుల్ అజీజ్". నేను ఈ హదీస్ యొక్క భావాన్ని అర్థం చేసుకోలేకపోయాను.[1]

**ఖాజీ అయాజ్ అల్ యహ్సూబీ:**

ఖలీఫాల సంఖ్య దానికి మించి ఉంది. వారి సంఖ్యను పన్నెండుకు పరిమితం చేయడం తప్పు. వారు కేవలం పన్నెండు మాత్రమే అయి ఉంటారు అంతకు మించి ఉండరు అని దైవప్రవక్త(స.అ) అనలేదు.

"అల్ జువైనీ" ఇలా అని కూడా ఉల్లేఖించారు: దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: "నేనూ, అలీ, హసన్, హుసైన్ మరియు హుసైన్ నుండి తొమ్మిది మంది పవిత్ర మాసూమలు మరియు ఇమాములు".[2]

ఇస్లాం యొక్క వర్గాలన్నీంటిలో కేవలం (పన్నెండు ఇమాములను నమ్మే) ఇస్నా అషరీ షియాలు మాత్రమే వారిని దైవప్రవక్త(స.అ) యొక్క పన్నెండు నిజమైన ఉత్తరాధికారులు అని నమ్ముతారు, మరి వారి నుండి ఇస్లాం గురించి తెలుసుకుంటారు.

**ఇబ్నె అల్ జౌజీ:**

బనీ ఉమయ్యహ్ యొక్క మొదటి ఖలీఫహ్ యజీద్ ఇబ్నె ముఆవియహ్ మరియు చివరి(ఖలీఫా) మర్వాన్ అల్ హిమార్. వారి మొత్తం సంఖ్య పదమూడు. ఉస్మాన్,

---

1. ఇబ్నె అల్ అరబీ, షర్హె సునన్ అల్ తిర్మిజీ, మిజీ, 9:69-69.

2. అల్ జువైనీ, ఫరాయిద్ అల్ సిమ్తైన్, మూనిస్తహుల్ మహ్మూదీ, తబఅ బీరూత్1978, పేజీ160.

ముఆవియహ్ మరియు ఇబ్నె జుబైర్ ను వారితో పాటు లెక్కబెట్టలేదు ఎందుకంటే వారు దైవప్రవక్త(స.అ) సహచరుల నుండి కాబట్టి. ఒకవేళ మేము మర్వాన్ ఇబ్నె హకమ్ ను అతడి సహచరత్వం పట్ల వివాదం కారణంగా లెక్కించకుండా లేక అబ్దుల్లాహ్ ఇబ్నె జుబైర్‌కు జనం మద్దత్తు ఇచ్చిన తరువాత కూడా అతడు అధికారంపైనే ఉన్నాడని భావించినట్లైతే, అప్పుడు మేము పన్నెండు సంఖ్యను పొందగలము... ఖిలాఫత్, "బనీ ఉమయ్యాహ్" చేతుల నుండి బయటికి వచ్చినప్పుడు చాలా విద్రోహం జరిగింది, మరి అది బనీ అబ్బాస్‌లు తమ (అధికారం)ను పటిష్టం చేసుకోనంత వరకు సాగుతూనే ఉంది. అలా పరిస్థితులు పూర్తిగా మారాయి. ఇలా అని అల్ జౌజీ, కష్ఫుల్ ముష్కిల్ లో, ఇబ్నె హజర్ అల్ అస్కలానీ, ఫత్హుల్ బారీ, 16:340లో "సిబ్తె అల్ జౌజీ" నుండి ఉల్లేఖించారు.

**అల్ నవవీ:**

బహుశా ఈ పన్నెండు ఇమాములు, ఇస్లాం గొప్ప స్థాయిలో ఉన్న కాలంలో ఉంటారేమో, బహుశా అప్పుడు వర్గాలన్ని ఇస్లాంధర్మానికి లోబడి ఉంటాయి. ఈ ఖులాఫా ఇమాములు తమ తమ కాలంలో ఇస్లాంను గౌరవనీయమైనది మరియు ముస్లిములందరిని సంగ్రహిస్తారు.[1]

**మీరు అసమంజసానికి గురి అయి అన్నారా?**

ఈ పన్నెండు మంది ఉత్తరాధికారులు, నాయకులు మరియు ఇమాములు, వాస్తవానికి ఎవరూ? అని స్పష్టంగా తెలియపరచడానికి మనకు ఇంకొక సున్నీ పండితుని అవసరం ఉంది. ప్రముఖ ఆలిమ్, అల్ జెహబీ, తజ్ కిరతుల్ హుఫ్ఫాజ్, భాగం4, పేజీ298 లో మరియు ఇబ్నె హజర్ అల్ అస్కలానీ, దుర్రుల్ కామినహ్, భాగం1, పేజీ67లో ఇలా లిఖించారు; సద్రుద్ దీన్ ఇబ్రాహీమ్ ఇబ్నె

1. అల్ నవవీ, షర్హె సహీ బుఖారీ, 12:202, 203.

## దైవప్రవక్త(స.అ) యొక్క ఈ పన్నెండు ఉత్తరాధికారులెవరు?

ముహమ్మద్ ఇబ్నె హంవియహ్ అల్ జువైనీ అల్ షాఫెయీ, ఇతను హదీస్ జ్ఞానం తెలిసిన గొప్ప పండితుడు. ఈ అల్ జువైనీ, అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ నుండి రివాయత్ ను ఉల్లేఖించారు: దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: "నేను అవతరించబడిన ప్రవక్తల నాయకుడిని, మరియు అలీ ఉత్తరాధికారుల మరియు వసీయుల నాయకుడు. నా తరువాత పన్నెండు మంది ఉత్తరాధికారులు. వారిలో మొదటి వారు అలీ మరియు చివరి వారు అల్ ఖాయిమ్ అల్ మహ్దీ".

"అల్ జువైనీ" "ఇబ్నె అబ్బాస్" ద్వార ఈ రివాయత్ ను కూడా ఉల్లేఖించారు: దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: "నిస్సందేహంగా నా తరువాత నా ఖులఫా మరియు నా ఉత్తరాధికారులు మరియు అల్లాహ్ యొక్క సృష్టితాల పై హుజ్జత్ (సాక్ష్యం) పన్నెండు మంది. వారిలో మొదటి వారు నా సోదరుడు, మరియు చివరి వారు నా కుమారుడు నా సంతానానికి చెందినవారు". వారి(స.అ)తో ఇలా ప్రశ్నించారు: "యా రసూలల్లాహ్! మీ సోదరుడు ఎవరు?. వారు(స.అ) "అలీ ఇబ్నె అబీతాలిబ్(అ.స)" అన్నారు. మరలా "మీ కుమారుడెవరు?" అని ప్రశ్నించారు. దైవప్రవక్త(స.అ) "మహ్దీ, వారు అన్యాయంతో నిండి ఉన్న భూమిని న్యాయధర్మాలతో నింపేస్తారు. మరియు నన్ను సందేశహరుఁడు మరియు శువార్త వినిపించేవానిగా నిశ్చయించి అవతరింపజేసిన వాని సాక్షిగా, ఒకవేళ ఈ ప్రపంచం యొక్క ఒక్కరోజు మిగిలి ఉన్నా, అల్లాహ్ ఆ రోజును నా కుమారుడు మహ్దీను పంపేంత వరకు పెంచుతాడు. ఆ తరువాత అల్లాహ్ ఈసా ఇబ్నె మర్యమ్ (అ.స)ను అవతరింపజేస్తాడు, వారు ఆ మహ్దీ వెనక నమాజ్ చదువుతారు. భూమి ప్రభువు కాంతితో ప్రకాశిస్తుంది, మరియు అతని అధికారం తూర్పుపడమరాల వరకు వ్యాపిస్తుంది.

సరైన ఇస్లాం గురించి ఇంకా తెలుసుకోవాలనుకుంటే చూడండి:

http://www.al-islam.org/faq

**ఖుర్ఆన్ ప్రవచనం:**

**"ఓ ప్రవక్త అహ్లెబైత్! మీ నుండి (అన్ని రకాల) అపవిత్రతలను దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పవిత్రులుగా చేయాలన్నేది అల్లాహ్ అభిలాష".[1]**

**దైవప్రవక్త(స.అ)తో వారి సహచరులు ఇలా ప్రశ్నించారు: మేము మీపై ఎలా దురూద్ ను పంపాలి ? వారు(స.అ) ఇలా సెలవిచ్చారు: "ఓ అల్లాహ్ ముహమ్మద్ మరియు వారి అహ్లెబైత్ పై దురూద్ పంపు, ఎలాగైతే నీవు ఇబ్రాహీమ్ మరియు వారి అహ్లెబైత్ పై పంపినావో, నిస్సందేహంగా నీవు ప్రశంసలకు మరియు ఘనతకు అర్హుడవు".[2]**

# దైవప్రవక్త(అ.స) యొక్క అహ్లెబైత్(అ.స) పట్ల విధేయత ఎందుకు చూపాలి ?

షియా వర్గానికి చెందినవారు ఇలా విశ్వసిస్తారు; ఖుర్ఆన్ మరియు దైవప్రవక్త (స.అ) యొక్క ఇత్రత్ మరియు అహ్లెబైత్, దైవప్రవక్త(స.అ) కుటుంబ సభ్యులలో ప్రముఖులు. దైవప్రవక్త(స.అ) సున్నత్ యొక్క నమ్మకమైన మూలాధారం

1. ఖుర్ఆన్: అహ్జాబ్33:33.

2. సహీ బుఖారీ, భాగం4, బాబ్55, పేజీ589.

అహ్లెబైతులే. ఒక ముస్లిము ఈ రెండు ఆధారాల నుండి అహ్కాములను పొందినప్పుడే నిజమైన రుజుమార్గం పొందడానికి అభిలాషించగలడు.

## అహ్లెబైత్లలో ఎవరెవరున్నారు?

దౌత్యకుటుంబ సభ్యులను "అహ్లెబైత్", "ఇత్రత్" మరియు "ఆల్" అని అంటారు. వారిలో దైవప్రవక్త(స.అ) కుమార్తె ఫాతెమా(స.అ), ఆమె భర్త ఇమామ్ అలీ(అ.స), వారిద్దరి కుమారులు ఇమామ్ హసన్(అ.స) మరియు ఇమామ్ హుసైన్(అ.స)లు ఉన్నారు. దౌత్యకుటుంబ మూలాలు ఈ ఐదుగురే, వారిలో నాయకుడు దైవప్రవక్త(స.అ), దైవప్రవక్త(స.అ) బ్రతికున్నంతకాలం వారి ప్రతిష్టతల గురించి ఆయతులు అవతరింపబడేవి. నిస్సందేహముగా ఇమామ్ హుసైన్(అ.స) సంతానం నుండి తొమ్మిది మంది ఇమాములు కూడా ఆ ఎన్నుకోబడ్డ కుటుంబ సభ్యుల భాగమే, వారిలో చివరివారు ఇమామ్ మహ్దీ.

## హజ్రత్ ముహమ్మద్(స.అ) యొక్క ఆస్తి

నేను త్వరలోనే (మరణ ఆహ్వానంపై) అంగీకారాన్ని వ్యక్తం చేస్తాను. నిస్సందేహం గా నేను అమూల్యమైన రెండింటిని విడిచి వెళ్తున్నాను; అల్లాహ్ గ్రంథం మరియు నా అహ్లెబైత్, నిస్సందేహంగా ఈ రెండు సెలయేరు వద్ద నాతో కలవనంత వరకు ఎప్పటికీ వేరు కావు.

దైవప్రవక్త(స.అ) యొక్క ఈ ప్రమాణసిద్ధమైన ఈ హదీస్ 30 కన్న ఎక్కువ సహాబీయుల ద్వార ఉల్లేఖించబడి ఉంది, మరియు సున్నీ ఉలమాల అధిక సంఖ్య దాన్ని ఉల్లేఖించారు. ఈ హదీస్ యొక్క కొన్ని ప్రముఖ రిఫ్రెన్సలు:

1. అల్ హాకిమ్ అల్ నైషాపూరీ, అల్ ముస్తద్రిక్ అలస్ సహీహైన్(బీరూత్), భాగం3, పేజీలు109,110,148 మరియు533). ఇతను ఈ రివాయత్ను

బుఖారీ మరియు ముస్లిం ప్రమాణము ప్రకారం సరైన హదీస్ గా నిర్ధారించారు, అల్ జహబీ వారి నిర్ణయాన్ని తాయీదు చేశారు.

2. ముస్లిం, అల్ సహీహ్, ఇంగ్లీష్ అనువాదం, బాబ్031, హదీస్ నెంబరు 5920-3.

3. అల్ తిర్మిజీ సీ అల్ సహీహ్, భాగం5, పేజీ621-622, హదీస్ నెంబరు3786 మరియు 3788, భాగం2, పేజీ219.

4. అల్ నిసాయీ, ఖసాయిసు అలీ ఇబ్నె అబీతాలిబ్, హదీస్ నెంబరు79.

5. అహ్మద్ ఇబ్నె హంబల్, అల్ ముస్నద్, భాగం3, పేజీలు14, 17, 26, భాగం3, పేజీలు26, 59, భాగం4, పేజీ371, భాగం5, పేజీలు2, 181, 189, 190.

6. ఇబ్నె అల్ అసీర్, జామిఉల్ ఉసూల్, భాగం1, పేజీ277.

7. ఇబ్నె కసీర్, అల్ బిదాయతు వన్నిహాయహ్, భాగం5, పేజీ209. వారు అల్ జహబీ యొక్క హదీస్ ను ఉల్లేఖించారు మరియు ఈ హదీస్ ను సరైన హదీస్ గా నిర్ధారించారు.

8. ఇబ్నె కసీర్, తఫ్సీరుల్ ఖుర్ఆనిల్ అజీమ్, భాగం6, పేజీ199.

9. నాసిరుద్ద్ దీన్ అల్ బానీ, సిల్ సిలతుల్ అహాదీసిస్ సహీహహ్, కోయత్ అల్ దార్ అల్ సలఫియ్యహ్, భాగం4, పేజీలు355-358. వారు సరైనవిగా భావించే చాలా రావీయుల క్రమం యొక్క పట్టిని లిఖించారు. ఈ హదీస్ యొక్క రిఫెన్సుల సంఖ్య ఎంత ఎక్కవంటే వాటన్నింటిని ఇక్కడ లిఖించడం అసాధ్యం.

**నేను నా తరువాత అల్లాహ్ గ్రంథం మరియు నా సున్నత్ ను విడిచి వెళ్తున్నాను, అని కాదా దైవప్రవక్త(స.అ) ప్రవచించినది?.**

ఇది ఒక సహజమైన అపార్థము. యదార్థమేమిటంటే దైవప్రవక్త(స.అ) యొక్క చివరి ఉపన్యాసంతో సంబంధం ఉంది అని చెప్పబడిన ఈ ప్రవచనం, ఎటువంటి ఆధారం లేనిది. ఈ ప్రవచనం "సహాహ్ సిత్తహ్" నుండి ఏ ఒక్క గ్రంథంలో రచించబడి లేదు. మాలిక్ యొక్క గ్రంథం "ముఅత్తా", ఇబ్నె హిషామ్ యొక్క "సీరతె రసూలల్లాహ్" మరియు "తారీఖె తబరీ"లో ఉన్న రివాయత్లు రావీయుల క్రమం(అస్నాద్) ప్రకారం అసంపూర్ణమైనవి. మరికొన్ని రివాయత్లున్నాయి వాటి అస్నాద్(రావీయుల క్రమం) సంపూర్ణంగానే ఉన్నాయి, అవి చాలా తక్కువ. ఆ హదీసులన్నింటి రావీయులు అహ్లెసున్నత్ రిజాల్ జ్ఞానం తెలిసిన ఉలమాల దృష్టిలో ఏమాత్రం నమ్మకస్తులు కారు. పరిశోధన చేయాలనుకుంటున్నవారు వీటికి సంబంధించిన గ్రంథాలను చదివి యదార్థాలను సమ్మతించగలరు. ఇక్కడ దైవప్రవక్త(స.అ) సున్నత్ ను అనుసరించకూడదు అని ఏమాత్రం అనడం లేదు. ఇంతకు ముందు చెప్పిన విధంగా; దైవప్రవక్త(స.అ), ముస్లిములు వారి(స.అ) సున్నత్ ను మాన్యత, స్వచ్ఛత మరియు అపార్థాలు లేని మూలంగా భావించి అహ్లెబైత్(అ.స)లను ఆశ్రయించాలి అని కోరుకున్నారు. ఈ ఆయత్ "ఓ ముహమ్మద్(స.అ)! వారితో ఇలా చెప్పండి నేను మీ నుండి అల్లాహ్ ఆదేశాలను చేర్చిన దానికిగాను ఎలాంటి ప్రతిఫలాన్నీ అడగటంలేదు, కాని అహ్లెబైత్(అ.స) ప్రేమను మాత్రం కోరుతున్నాను"(షూరా, ఆయత్:23), అవతరింపబడినప్పుడు ముస్లిములు దైవప్రవక్త(స.అ)తో ఇలా ప్రశ్నించారు: మాపై ఎవరి ప్రేమ అయితే విధిగా నిర్ధారించబడిందో మీ ఆ అహ్లెబైత్ ఎవరూ?

దైవప్రవక్త(స.అ) ఇలా సమాధానమిచ్చారు: అలీ, ఫాతెమా మరియు వారి ఇద్దరు కుమారులు(అ.స).[1]

"నజ్రాన్"కు చెందిన క్రైస్తవులతో అభిప్రాయబేధం కలిగిన సమయంలో అవతరించబడిన ఖుర్ఆన్ యొక్క ఈ ఆయత్ అహ్లెబైత్(అ.స) యొక్క ప్రతిష్ఠత మరియు యదార్థ స్థానాన్ని ఇంకా నిజపరుస్తుంది.

ఆయత్: "నీ వద్దకు ఈ జ్ఞానం వచ్చిన తరువాత కూడా నీతో ఎవరయినా ఈ విషయంలో వాదనకు దిగితే వారితో స్పష్టంగా ఇలా చెప్పేయి: "రండి! మేము మా కుమారులను మీరు మీ కుమారులను, మేము మా స్త్రీలను మీరు మీ స్త్రీలను పిలవండి, మేము మా ఆత్మలను మరియు మీ ఆత్మలను పిలవండి. ఆ తర్వాత – 'అబద్ధాలు చెప్పేవారిపై అల్లాహ్ శాపం పడుగాక!' అని దీనాతిదీనంగా ప్రార్థిందాము.(ఆలిఇమ్రాన్3:61). దైవప్రవక్త(స.అ), అలీ, ఫాతెమా, హసన్ మరియు హుసైన్(అ.స)లను పిలిచి ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ వీరే నా కుటంబం(అహ్లె)"[2]

**అహ్లెబైత్(అ.స)ను ఆదరించడం, చాలదా?**

1. అల్ హాకిమ్ అల్ నైషాబూరీ, అల్ ముస్తద్రిక్ అలస్ సహీహైన్, భాగం2, పేజీ444; అల్ ఖస్తలానీ, ఇర్షాదుస్ సారీ షర్హె సహీహ్ అల్ బుఖారీ, భాగం7, పేజీ331; అల్ సీవ్తీ, అల్ దురరుల్ మన్సూర్, భాగం6, పేజీ6,7; అల్ అలూసీ అల్ బగ్దాదీ, రూహుల్ మఆనీ, భాగం25, పేజీ2,31.

2. ముస్లిం, అల్ సహీహ్, ఇంగ్లీష్ అనువాదం, బాబ్031, హదీస్ నెంబరు5915; అల్ హాకిమ్ అల్ నైషాబూరీ, అల్ ముస్తద్రిక్ అలస్ సహీహైన్, భాగం3, పేజీ150. వారు, ఇది బుఖారీ మరియు ముస్లిం ప్రమాణము ప్రకారం సరైనది అని అంటున్నారు; ఇబ్నె హజర్ అల్ అస్ఖలానీ, ఫత్హుల్ బారీ షర్హె సహీహ్ అల్ బుఖారీ, భాగం7, పేజీ60; అల్ తిర్మిజీ, అల్ సహీహ్, కితాబుల్ మనాఖిబ్, భాగం5, పేజీ596; అహ్మద్ బిన్ హంబల్, అల్ ముస్నద్, భాగం1, పేజీ185; అల్ సీవ్తీ, తారీఖుల్ ఖులఫాయిర్ రాషిదీన్(లండన్1995), పేజీ176.

ఖుర్ఆన్‌ను కేవలం ఆదరించడం చాలదా?. నిస్సందేహంగా ముస్లిముల వద్ద తమ అన్ని వ్యవహారాలలో అల్లాహ్ ఆదేశానుసారం అమలు పరచడానికి ఖుర్ఆన్ తప్ప వేరే మార్గం లేదు. హజ్రత్ ముహమ్మద్(స.అ) ముస్లిముల కోసం రెండు అమూల్యమైనవాటిని విడిచి వెళ్ళారు, మరి "ఇవి అంతిమదినం వరకు ఒకరినుండ మరొకటి వేరు కావు" అని ప్రమాణం కూడా చేసి వెళ్ళారు. అహ్లెబైత్ ను ఖుర్ఆన్ తో జోడించి, వారు(స.అ) కేవలం వారిని అదరిస్తె చాలదు, వారి నుండి ఇస్లామీయ ఉపదేశాలు, చర్యలు, హదీస్ మరియు తఫ్సీర్ యొక్క వివరణ పొందాలని మనకు తెలియపరిచారు. "నా అహ్లెబైతులు నూహ్ యొక్క నౌకలాంటి వారు, దానిపై ఎక్కువారు విముక్తి పొందుతారు మరియు దాని నుండి తమ ముఖాన్ని త్రిప్పుకున్నవారు మునిగిపోతారు"[1]

ఇబ్నె హజర్ అల్ మక్కీ, అల్ సవాయిఖుల్ ముహ్రిఖహ్, పేజీ140. వీరి వచనానుసారం ఈ రివాయత్ ఎన్నో రావీయుల క్రమం ద్వార చేరినది, మరి ఇది పరస్పరంగా బలపరుస్తుంది.

దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: నేను, అలీ, హసన్, హుసైన్ మరియు హుసైన్ యొక్క తొమ్మిది మంది ఇమాములే పవిత్రులు మరియు మాసూములు"

అల్ జువైనీ, ఫరాయిదుల్ సమ్ తైన్, బీరూత్1978, పేజీ160, అల్ జువైనీ యొక్క గొప్పతనం అల్ జెహబీ యొక్క గ్రంథం "తజ్కిరతుల్ హుఫ్ఫాజ్, భాగం4, పేజీ298 మరియు ఇబ్నె హజర్ అల్ అస్ఖలానీ అల్ దురర్ అల్ కామినహ్, భాగం1, పేజీ67లో ఉల్లేఖించారు.

1. అల్ హాకిమ్ అల్ నైషాబూరీ, అల్ ముస్తద్రిక్ అలస్ సహీహైన్, భాగం3, పేజీ151 మరియు భాగం2, పేజీ343లో ముస్లిం ప్రమాణము ప్రకారం ఇది సహీ మరియు సరైన హదీస్ అని చెప్పారు; అల్ సీవ్తీ, అల్ దురర్ అల్ మన్సూర్, భాగం1, పేజీ71,72.

“నేను ప్రవక్తల నాయకుడిని మరియు అలీ ఇబ్నె అబీతాలిబ్ నా ఉత్తరాధికారుల నాయకుడు, నా తరువాత నా ఉత్తరాధికారులు పన్నెండు మంది, మొదటివారు అలీ ఇబ్నె అబీతాలిబ్ మరియు చివరి వారు మహ్దీ”[1]

“మహ్దీ మా అహ్లెబైత్ల నుండి ఒకరు మరియు మహ్దీ నా కుటంబానికి చెందినవారై ఉంటారు, ఫాతెమా యొక్క సంతానం నుండి”.[2]

## దైవప్రవక్త(స.అ) భార్యల గురించి ఏమని ఉంది?

తత్హీర్ ఆయత్: “ఓ ప్రవక్త అహ్లెబైత్! మీ నుండి (అన్ని రకాల) అపవిత్రతలను దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పవిత్రులుగా చేయాలన్నేది అల్లాహ్ అభిలాష”. దైవప్రవక్త(సఅ) పై వారి భార్య ఉమ్మెసల్మా(ర.అ) యొక్క గదిలో అవతరింపబడింది; దైవప్రవక్త(స.అ) హసన్, హుసైన్, ఫాతెమా మరియు అలీ(అ.స)ను పిలిచారు, ఒకే చోటుకి చేర్చి వారిపై దుప్పటి కప్పారు. ఆ తరువాత వారు(స.అ) ఇలా అన్నారు: “ఓ అల్లాహ్ వీరు నా అహ్లె బైత్(అ.స)లు, కనుక అహ్లెబైత్ నుండి ప్రతీ అపవిత్రతను దూరంగా ఉంచు, మరియు వారిని పరిపూర్ణ పవిత్రత ద్వార పవిత్రంగా చేయి” ఉమ్మె సల్మా(ర.అ) ఇలా అన్నారు: “ఓ దైవప్రవక్త(స.అ) నేను కూడా వారిలో చేరగలనా?” దైవప్రవక్త ఇలా అన్నారు: “నీవు నీ స్థానంలో ఉండు, నీవు సజ్జనత్వం పైనే ఉన్నావు”[3]

1. అల్ జువైనా, ఫరాయిదుల్ సమ్ తైన్, పేజీ160.

2. ఇబ్నె మాజహ్, అల్ సునన్, భాగం2, పేజీ519, హదీస్6. అబూదావూద్, అల్ సునన్, భాగం2, పేజీ207.

3. అల్ తిర్మిజీ, అల్ సహీహ్, భాగం5, పేజీ351 మరియు 663; అల్ హాకిమ్ అల్ నైషాబూరీ, అల్ ముస్తద్రక్ అలస్ సహీహైన్, భాగం2, పేజీ416. వారు, బుఖారీ ప్రమాణం ప్రకారం ఈ రివాయత్ సరైనది అని అంటున్నారు; అల్ సీవ్తీ, అల్ దురర్ అల్ మన్సూర్, భాగం5, పేజీ167.

ఈ ఆయత్ కు ముందు మరియు తరువాత వచ్చే ఆయతులలో దైవప్రవక్త(స.అ) యొక్క భార్యలను ఉద్దేశించి ప్రవచించబడి ఉంది, ఇలా అని ఆయత్ లో ఉన్న స్త్రీలింగానికి సంబంధించిన వాక్యాల ద్వార తెలుస్తుంది. కాని "తత్హీర్ అయత్"లో స్త్రీలింగం నుండి పుల్లింగం లేదా మిశ్రపదంలో మారిపోతుంది. దాని ద్వార తెలిసే విషయమేమిటంటే ఇది మిగిలిన ఆయతులకు సంబంధం లేని ప్రత్యేకమైన ఆయత్, ఇందులో వివిధ వారిని ఉద్దేశించి ప్రవచించబడి ఉంది.

ఈ క్రింది సైట్ పై ఇస్లాం గురించి అహ్లెబైత్(అ.స) లు ప్రవచించిన సరైనా వాటి కోసం చూడండి:

http://www.al-islam.org/faq

**ఖుర్ఆన్:**

**"ఓ విశ్వాసులారా! ఎవడయినా దుర్వర్తనుడు మీ వద్దకు ఏదైనా సమాచారాన్ని తీసుకువస్తే, దాని నిజానిజాలను నిర్ధారించుకోండి. లేకపోతే మీరు నిజం తెలియని కారణంగా ఇతర జనులకు నష్టం కలిగించి, తరువాత చేసిన దానిపై సిగ్గుతో కుంచించుకు పోవలసిన పరిస్థితి రావచ్చు".[1]**

# సహాబీయులందరూ న్యాయమూర్తు మరియు సత్యవంతులేనా?

షియాలు, దైవప్రవక్త(స.అ) బోధనలపై వారు బ్రతికున్న కాలంలో మరియు వారు మరణించిన తరువాత కూడా కట్టుబడి ఉన్న దైవప్రవక్త(స.అ) యొక్క సహాబీయులందరినీ నమ్ముతారు. అహ్లెసున్నతుల అభిప్రాయం దీనికి వ్యతిరేకం; వారు, దైవప్రవక్త(స.అ)ను కొన్ని క్షణాలు చూసినవారు కూడా సహీబీ మరియు విమర్శలకు అతీతం అని నమ్ముతారు.

**సహాబీ యొక్క నిర్వచనం:**

ప్రముఖ సున్నీ ఆలిమ్, "ఇబ్నె హజర్ అల్ అస్ఖలానీ" సహాబీని ఇలా నిర్వచించారు: ఒక వ్యక్తి ఇస్లాం స్వీకరించిన తరువాత దైవప్రవక్త(స.అ)ను కలిసే భాగ్యం పొంది చివరి నిమిషం వరకు ఇస్లాం ధర్మాన్ని పాటించి ఉండాలి. ఇబ్నె హజర్ తరువాత చెప్పబడే షరతులను పూర్తి చేసిన వారిని కూడా సహాబీగా

1. ఖుర్ఆన్: హుజురాత్49:6.

నిర్ధారించారు. దైవప్రవక్త(స.అ)తో కలిసినవారందరూ, వారు కలిసిన సమయం సుదీర్ఘ సమయం కానివ్వండి లేదా అతి తక్కువ సమయం కానివ్వండి, వారు దైవప్రవక్త(స.అ) నుండి రివాయత్ ఉల్లేఖించినా లేదా ఉల్లేఖించకపోయినా, వారు దైవప్రవక్త(స.అ)తో కలిసి యుద్ధం చేసినా లేదా చేయకపోయినా, దైవప్రవక్త (స.అ)ను కేవలం ఒక మారు చూశారు కాని వారి సభలలో పాల్గొ లేకపోయినా, చివరికి దైవప్రవక్త(స.అ)ను ఏదో ఒక కారణంగా ఉదాహారణకు కళ్ళు కనిపించకపోవడం వల్ల చూడకపోయినా సరే.[1]

**సహాబీయులందరూ న్యాయమూర్తు మరియు సత్యవంతులేనా?**

అహ్లెసున్నతులు "సహాబీయులందరూ న్యాయమూర్తులు, నమ్మదగ్గవారు మరియు ఉమ్మత్ లో ప్రతిష్టులు" అని ఏకాభిప్రాయం కలిగివున్నారు. మరి ఎన్నో సున్నీ ఉలమాలు ఈ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు, వాటి నుండి కొన్ని:

1. ఇబ్నె హజర్ అల్ అస్ఖలానీ, అల్ ఇసాబహ్ ఫీ తమీజ్ అల్ సహాబహ్, మిస్ర్, భాగం1, పేజీ17-22.

2. ఇబ్నె హాతమ్ అల్ రాజీ, అల్ జర్హ్ వల్ తఅదీల్, హైదరాబాద్, భాగం1, పేజీ7-9.

3. ఇబ్నె అల్ అసీర్, ఉస్దుల్ గాబహ్ ఫీ మఅరిఫతి అల్ సహాబహ్, భాగం1, పేజీ2-3.

కాని రద్దుచేయలేనటువంటి నిదర్శనం వెలుగులో ఈ విశ్వాసాన్ని అంగీకరించడం చాలా కష్టం ఉదాహారణకు ఈ సంఘటనను చూడండి; జుబైర్ నాతో ఇలా చెప్పారు: అస్హాబె బద్ర్(బద్ర్‌కు చెందిన సహాబీయులు)లలో ఉన్న ఒక

1. ఇబ్నె హజర్ అల్ అస్ఖలానీ, అల్ ఇసాబహ్ ఫీ తమీజ్ అల్ సహాబహ్, బీరూత్, భాగం1, పేజీ10.

అన్సారీకి వారితో దైవప్రవక్త(స.అ) ముందు (మొక్కలకు) నీళ్ళు పోసేందుకు ఉపయోగపడే ఒక చెలము విషయంలో వ్యతిరేకత ఏర్పడింది. దైవప్రవక్త(స.అ) ఇలా అన్నారు: "ఓ జుబైర్! ముందు నువ్వు నీ తోటలో నీళ్ళు పోసుకో, ఆ తరువాత నీ పొరుగువాని వైపుకు పారించు" దానిపై అన్సారీకి కోపం వచ్చింది, అతడు ఇలా అన్నాడు: "యా రసూలల్లాహ్! ఈ ప్రాధాన్యత, జుబైర్ మీ పినతండ్రి కుమారుడనా?" అది విని దైవప్రవక్త(స.అ)కు కోపం వచ్చింది మరియు వారు జుబైర్ తో ఇలా అన్నారు: "నీ తోటకు నీరు పోసుకొన్న తరువాత నీళ్ళు ఆపేయి, గోడల వరకు చేరిపోతాయి" అంతకు ముందు దైవప్రవక్త(స.అ) విశాల హృదయంతో తీర్పునిచ్చారు, దాంతో ఆ అన్సారీకి మరియు జుబైర్ ఇద్దరికీ మేలు కలగాలని, కానీ ఎప్పుడైతే అన్సారీ దైవప్రవక్త(స.అ)ను నిరాశకు గురి చేశాడో వారు నియమం ప్రకారం జుబైర్ కు పూర్తి హక్కును ఇచ్చారు. జుబైర్ ఇలా చెప్పారు; అల్లాహ్ సాక్షిగా ఈ ఆయత్ ఈ తీర్మానం క్రమంలోనే అవతరింపబడింది: "మీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర వివాదాలన్నింటిలో మిమ్మల్ని తీర్పరిగా చేసుకోనంతవరకూ, తర్వాత మీరు వారి మధ్య చెప్పిన తీర్పుపట్ల వారు తమ మనసులలో ఎలాంటి సంకోచానికి, అసంతృప్తికి ఆస్కారం ఇవ్వకుండా మనస్ఫూర్తిగా శిరసావహించనంతవరకూ – వారు విశ్వాసులు కాజాలరు".(ఖుర్ఆన్:4:65)[1]

అహ్లెసున్నత్ విశ్వాసం ప్రకారం ఈ సహాబీ విమర్శలకు అతీతుడు మరియు సున్నత్ విషయంలో నమ్మకస్తుదు మరియు అతడు ఒక మంచి నమూనహ్. వాస్తవానికి ఈ సహాబీ దైవప్రవక్త(స.అ) తీర్పును నిరాకరించడమే కాకుండా తన చేష్టలతో దైవప్రవక్త(స.అ)ను నిరాశ పరిచాడు, ఆ కారణంగా ఖుర్ఆన్ యొక్క ఆయతులు అవతరింపబడ్డాయి. దురదృష్టకరమేమిటంటే ఇస్లామీయ చరిత్ర

1. సహీహ్ అల్ బుఖారీ, ఇంగ్లిష్ అనువాదం, భాగం3, కితాబ్49, సంఖ్య871.

ఇలాంటి ఎన్నో వ్యక్తుల ప్రస్తావనలతో నిండి ఉంది, అహ్లెసున్నత్ల షరత్తుల ప్రకారం వారిని "సహాబీ" అంటారు, నిజానికి వారు దైవప్రవక్త(స.అ) జీవితకాలంలో లేదా వారి మరణాంతరం లేదా రెండు కాలాలలో ఇస్లాం ఆదేశాలకు వ్యతిరేకమైన చర్యలకు గురి అయ్యారు.

**అల్ వలీద్ ఇబ్నె ఉఖ్బహ్:**

"విశ్వాసం కలిగి ఉన్న వ్యక్తి, దురాచారునితో సమానం కాగలడా? ఎంతమాత్రం కాదు, ఇద్దరూ ఎప్పటికీ సమానం కాలేరు".[1]

అహ్లెసున్నత్ యొక్క ప్రముఖ ముఫస్సిర్(వ్యాఖ్య), ఈ పవిత్ర ఆయత్ అవతరణకు వెనక ఒక సంఘటన ఉందనీ, మరి ఈ ఆయత్ లో విశ్వాసం గల వ్యక్తి అనగా ఇమామ్ అలీ ఇబ్నె అబీతాలిబ్(అ.స) అనీ మరియు ఫాసిఖ్(దూరాచారి) అన్న పదం ఒక సహాబీ కోసం ఉపయోగించబడిందనీ అతడి పేరు "వలీద్ ఇబ్నె ఉఖ్బహ్" అని అన్నారు.[2]

మా అభిప్రాయం ప్రకారం ఇంతకు ముందు చెప్పబడిన ఆయత్, ఎందులోనైతే విశ్వాసులకు దురాచారి సమాచారాన్ని విచారించకుండా నమ్మవద్దు అని తాకీదు చెయబడిన ఆయత్ "ఓ విశ్వాసులారా! ఎవడయినా దుర్వర్తనుడు మీ వద్దకు ఏదైనా సమాచారాన్ని తీసుకువస్తే, దాని నిజానిజాలను నిర్ధారించుకోండి. లేకపోతే మీరు నిజం తెలియని కారణంగా ఇతర జనులకు నష్టం కలిగించి, తరువాత చేసిన దానిపై సిగ్గుతో కుంచించుకు పోవలసిన పరిస్థితి రావచ్చు"

1. ఖుర్ఆన్: కహఫ్18:32.

2. అల్ ఖుర్తుబీ, తఫ్సీర్ (మిస్రీ,1947), భాగం14, పేజీ105. అల్ తబరీ, తఫ్సీరె జామె అల్ బయాన్, పైచెప్పబడిన ఆయత్ యొక్క వ్యాఖ్యనం క్రమంలో; అల్ వాహిద్, అస్బాబ్ అల్ నుజూల్, (దారు అల్ దయానఫీ తురాస్ ఎడిషన్) పేజీ291.

(హుజురాత్, ఆయత్:6). ఆకర్షనీయమైన విషయమేమిటంటే ఈ ఆయత్ యొక్క వ్యాఖ్యనం పరంగా ఆ "వలీద్"కు సంబంధించిన ఇంకో సంఘటన కూడా ఉంది అందులో అతడు ఒక వ్యవహారంలో అబద్ధం చెప్పినందుకు ఈ ఆయత్ అవతరింపబడినది మరియు అతడిని ఫాసిఖ్(దురాచారి)గా నిర్ధారించడం జరిగింది, అని ఉంది.[1]

"అబూ అమీనహ్ బిలాల్ ఫిలిప్స" చెప్పిన విధంగా; వార్తను అందించేవారు ఒకవేళ వారి ప్రవర్తన అనుమానస్పదమైనదైతే, లేదా వారి విశ్వాసం రుజువు కానట్లైతే, లేదా వారి పాపకార్యాలు ప్రఖ్యాతి చెందినవి అయి ఉంటే పరీక్షణం చాలా అవసరం. ఇవి ఇలా ఉన్నప్పటికీ అహ్లెసున్నత్ యొక్క హదీస్ గ్రంథాలలో "వలీద్ ఇబ్నె ఉఖబహ్" ఉల్లేఖించిన రివాయతులు ఉన్నాయి!![2]

వలీద్ యొక్క కపటం దైవప్రవక్త(స.అ) కాలం తరువాత కూడా సాగింది. మూడవ ఖలీఫా హ్రజత్ ఉస్మాన్ కాలంలో అతడు కూఫాకు గవర్నర్‌గా నిర్ధారించబడ్డాడు, అక్కడ అతడి మోసాలు సాగాయి, ఒకసారి అతడు మద్యం మత్తులో ఫజ్ర్ జమాఅత్ నమాజ్ చదివిస్తూ రెండు రక్అత్లకు బదులు నాలుగు రక్అత్లు చదివించాడు, ఆ తరువాత హ్రజత్ ఉస్మాన్ ఆదేశానుసారం శిక్షించడం జరిగింది. ఈ సంఘటన ఈ క్రింద సూచించబడిన గ్రంథాలలోనే కాకుండా మరెన్నో వాటిలో ఉంది.

---

1. ఇబ్నె కసీర్, తఫ్సీరుల్ ఖుర్ఆనిల్ అజీమ్, (బీరూత్,1987), భాగం4, పేజీ224. అల్ ఖుర్తుబీ, తఫ్సీర్(మిస్ర్ 1947), భాగం16, పేజీ311; అల్ సీవ్తీ వల్ మహల్, తఫ్సీరుల్ జలాలైన్, (మిస్ర్,1924), భాగం1, పేజీ185; అబూ అమీనహ్ బిలాల్ ఫిలిప్స్, తఫ్సీర్ అల్ సూరతుల్ హుజురాత్, (రియాజ్), పేజీ26-63.

2. అబూ దావూద్,(1973) కితాబ్ అల్ తర్జుల్, బాబున్ ఫీల్ ఖులూఖిర్ రిజాల్, భాగం4, పేజీ404, సంఖ్య4181; అహ్మద్ ఇబ్నె హంబల్, అల్ ముస్నద్, అవ్వలు ముస్నదిల్ మదీనీన అజ్మయీన్, సంఖ్య15784.

1. సహీ అల్ బుఖారీ, ఇంగ్లీషు అనువాదం) భాగం5, కితాబ్57, సంఖ్య45. భాగం5, కితాబ్58, సంఖ్య212.

2. అల్ తబరీ, ఇంగ్లీషు అనువాదం), భాగం15, పేజీ120.

సున్నీ ఫిఖా పండితులు, ఈ దురాచారుడైన వలీద్ ఉదాహారణను నిదర్శనంగా తీసుకొని "బహిరంగంగా పాపాలు చేసేవ్యక్తి వెనక జమాఅత్ నమాజ్ ను చదవడం సమ్మతమైనదని నిర్ధారిస్తారు!!"

అలీ అల్ ఖారీ అల్ హర్వీ అల్ హాఫీ, షర్హు ఫిఖ్హిల్ అక్బర్, "మంచి లేదా పాపాత్ముడి వెనక నమాజ్ చదివే అనుమతి ఉంది" అన్న శీర్షికలో.[1]

**ఇప్పుడు గతించినవాటిని కదపడంలో లాభమేముంది?:**

వలీద్ లాంటి ప్రముఖ సహాబీ యొక్క చేష్టలను ప్రదర్శించడంలో ఒకరి చాడీలు చెప్పడం లేదా తప్పులను ఎత్తి చూపె ఉద్దేశం మాత్రం మాకు లేదు. ముస్లిములు తమ వర్గం విశ్వాసాలు, దైవప్రవక్త(స.అ) సున్నత్ లు ఉపదేశాలు మరియు జ్ఞానం ఎక్కడ నుండి పొందాలి అన్న విషయంలో మస్లిములకు దూరదృష్టి మరియు పరీక్షణ చాలా అవసరం. దైవప్రవక్త(స.అ) సహాబీయుల జీవితాన్ని సూక్ష్మంగా పరిశీలించినప్పుడే దానిని తీర్మానించగలం, ఎందుకంటే వారి పద్ధతులు మరియు వారి జీవిత విధానం బట్టి వారు మాన్యతగలవారని తెలుస్తుంది. ఈ క్రమంలో దైవప్రవక్త(స.అ) మనకు ముందే జాగ్రతలను సూచించారు: "నేను మీ అందరి కన్నా ముందు (కౌసర్)సెలయేరు పై చేరుతాను, నన్ను దాటుకొని వెళ్ళినవాడికి ఇక ఎప్పటికీ దాహం వేయదు. నా వద్దకు కొంతమంది వస్తారు, వారు నాకు తెలుసు మరియు నేను వారికి తెలుసు కాని

1. ఇబ్నె తైమియహ్, మజ్మఅ ఫతావా, అల్ రియాజ్, 1381, భాగం3, పేజీ281.

వారు నానుంచి దూరం చేయబడతారు. "నా సహాబీయులు!" అని నేను పిలుస్తాను. దానికి సమాధానంగా ఇలా చెప్పబడుతుంది "వీళ్ళు మీ తరువాత ఏమి చేశారు అన్నది మీకు తెలియదు" అప్పుడు నేను ఇలా అంటాను: "నా తరువాత మరలించినవారిని నా నుండి దూరంగా తీసుకెళ్ళండి"[1]

**సహాబీయుల పట్ల షియా ముస్లిముల అభిప్రాయం:**

షియాలందరూ ఖుర్ఆన్‌లో ప్రశంసించబడ్డ దైవప్రవక్త(స.అ) స్వచ్ఛమైన సహాబీయులను ప్రేమిస్తారు, ఆ ఖుర్ఆన్ ప్రశంసలకు వలీద్ ఇబ్నె ఉఖబహ్ లాంటి వారు అర్హులు కాలేరు. ఇతడు సున్నీయుల విశ్వాసం ప్రకారం ఒక ప్రముఖ సహాబీ అయినప్పటికీ హదీస్ మరియు దైవప్రవక్త సున్నత్ ను ఉల్లేఖించే ఒక మాన్యత గల రావీ మరియు అనుకరణకు అర్హత గలవాడు కాలేదు. అందుకని షియాలందరూ సహాబీయులందరిని వారి మాన్యత విషయంలో సమానం అని నమ్మరు, ముందుగా ప్రతీ సహాబీ యొక్క జీవిత చరిత్రను పరిశీలించి ఎంత వరకు దౌత్యవార్త పట్ల కట్టుబడి ఉన్నారు అన్న విషయాన్ని విచారించి తెలుసుకుంటారు. నిస్సందేహంగా లెక్కలేనివన్ని మంచి సహాబీయులున్నారు ఉదాహారణకు అమ్మార్, మిఖ్దాద్, సల్మాన్, అబూజర్, జాబిర్ మరియు ఇబ్నె అబ్బాస్ లాంటి మరెన్నో సహాబీయులు. చివరిలో మేము నాలుగొవ ఇమామ్ జైనుల్ ఆబెదీన్ యొక్క దుఆ నుండి వారు దైవప్రవక్త(స.అ) సహాబీయుల గురించి ప్రవచించిన కొంత భాగాన్ని ఉల్లేఖించాలని అనుకుంటున్నాము:

"ఓ అల్లాహ్! ముఖ్యంగా పూర్తి విధంగా దైవప్రవక్త(స.అ)కు సహకరించిన మరియు వారిని సహకరించడంలో తమ ధైర్యాన్ని ప్రదర్శించిన మరియు వారి(స.అ) మద్దతు పై నడుము బిగించిన మరియు వారిపై తమ విశ్వాసాన్ని

1. సహీ అల్ బుఖారీ, ఇంగ్లీషు, అనువాదం, భాగం8, కితాబ్76, సంఖ్య585.

చాటుకోవడంలో త్వరపడిన మరియు వారి దఅవహ్(ఇస్లాం పిలుపు) వైపు ముందుగా వెళ్ళిన మరియు దైవప్రవక్త(స.అ) తమ దౌత్యంపై సాక్ష్యాలను వినిపించినప్పుడు లబ్బైక్ అని చెప్పిన మరియు వారి ప్రచారంలో తమ భార్యబిడ్డలను విడిచిన దైవప్రవక్త(స.అ) సహాబీయులకు; మరియు వారు దౌత్యాదేశాన్ని బలపరిచేందుకు తండ్రులు, తన కొడుకులతో కూడా యుద్ధం చేశారు, దైవప్రవక్త(స.అ) పవిత్ర ఉనికి ద్వార విజయం సాధించారు, వారి(స.అ) ప్రేమను తమ హృదయం యొక్క నరనరాలలో ప్రవహిస్తుంది మరియు వాళ్ళు వారి(స.అ) పట్ల ప్రేమ మరియు ఇష్టం విషయంలో లాభాన్ని తెచ్చిపెట్టే మరియు ఎప్పటికీ నష్టం కలగని వ్యవహారాన్ని ఆశించారు మరియు వాళ్ళు వారి(స.అ) ధర్మంతో సంబంధం కలుపుకున్నప్పుడు వాళ్ళ సమూహం వారు వాళ్ళను విడిచారు మరియు వాళ్ళు వారి(స.అ) నీడను నిలయంగా చేసుకున్నప్పుడు తమా అనుకున్నవారు పరాయివారయ్యారు. ఓ ప్రభూ! వారు నీ కోసం, నీ మార్గాన్న అన్నింటిని విడిచారు నీవు పరిణామ సమయంలో వారిని మరవకు, మరియు వారి త్యాగం, సృష్టితాలను నీ ధర్మం(ఇస్లాం)పై ఏకం చేసిన మరియు దైవప్రవక్త(స.అ)తో పాటు సత్య ఆహ్వానితులుగా నిలబడినందుకు ఫలితంగా వారికి నీ అనుగ్రహాలతో గౌరవాన్ని ప్రసాదించి సంతోషపరుచు”.[1]

సత్యధర్మం గురించి తెలుసుకోవడానికి చూడండి:

http://al-islam.org/faq

1. సహీఫయె కామిలహ్, ఇంగ్లీషు, అనువాదం. (లండన్1988), పేజీ27.

**ఖుర్ఆన్:**

**"ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరఫు నుంచి నీపై అవతరింపజేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి. ఒకవేళ నువ్వు గనక ఈ పని చెయ్యకపోతే, దైవప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించని వాడవవుతావు. అల్లాహ్ నిన్ను ప్రజల (కీడు) నుంచి కాపాడుతాడు".[1]**

## దైవప్రవక్త(స.అ) ఎవరినైనా ఉత్తరాధికారిగా నియమించారా?.

షియా ముస్లిముల విశ్వాసం ప్రకారం; ఈ ఆయత్ లో ఏదైతే ప్రచారం చేయమని ఆదేశించబడిందో, దానిని దైవప్రవక్త(స.అ) ఇమామ్ అలీ ఇబ్నె అబీతాలిబ్(అ.స)ను "గదీరె ఖుమ్" రోజున తన ఉత్తరాధికారిగా నియమించి పూర్తి చేశారు.

**గదీర్ రోజు ఏమి జరిగింది?**

"గదీరె ఖుమ్" మక్కాకు కొన్ని మైళ్ళ దూరంలో, మదీనహ్‌కు వెళ్ళే మార్గంలో ఒకచోట ఉంది. హజ్జతుల్ విదా(దైవప్రవక్త(స.అ) చివరి హజ్) నుండి తిరిగి వస్తుండగా జిల్‌హిజ్ నెల 18వ తారీఖు(మార్చి 10వ తేది)న దైవప్రవక్త(స.అ) ఆ ప్రదేశం నుండి వెళ్తున్నప్పుడు ఈ ఆయత్ అవతరించింది: "ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరఫు నుంచి నీపై అవతరింపజేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి....," వారు(స.అ) అక్కడే ఆగిపోయారు. మక్కా నుండి వారితో

1. ఖుర్ఆన్: మాయిదహ్5:67.

పాటు వచ్చిన హాజీయులకి మరియు అక్కడ నుండి తమ తమ ప్రదేశాలకు వెళ్ళేందుకు విడిపోయేవారందరికి ఉపన్యాసమివ్వాలనుకున్నారు. దైవప్రవక్త (స.అ) ఆదేశానుసారం చెట్ల కొమ్మలతో ఒక ప్రత్యేక పీఠం తయారు చేయబడింది. జొహ్ర్ నమాజ్ తరువాత దైవప్రవక్త(స.అ) ఆ పీఠంపై ఎక్కారు. తన మరణానికి మూడు నెలల ముందు సాధారణ ప్రజలతో కూడి ఉన్న అతిపెద్ద సమ్మేళనంలో ప్రసంగించారు.

ఈ ప్రసంగ యొక్క అతి ముఖ్యమైన క్షణం; దైవప్రవక్త(స.అ) ఇమామ్ అలీ (అ.స) యొక్క చేయి పట్టుకొని ప్రజలతో మీకు మీ ఆత్మల పైనున్న అర్హత కన్న వాటిపై నాకే అర్హత ఎక్కువా, అవునా కాదా? అని అడిగారు. అందరూ కలిసికట్టుగా అంగీకరిస్తూ "నిస్సందేహముగా ఓ దైవప్రవక్త!" అని అన్నారు. ఆ తరువాత దైవప్రవక్త(స.అ) ఇలా ప్రచారించారు: "నేనెవరికైతే మౌలా(స్వామి) నో, అలీ కూడా వారికి మౌలా(స్వామి)యే. ఓ ప్రభూ! అలీను ప్రేమించిన వారిని ప్రేమించు, అలీని ద్వేషించేవారిని ద్వేషించు!" దైవప్రవక్త(స.అ) ఉపన్యాసం పూర్తవగానే, ఖుర్ఆన్ యొక్క ఈ ఆయత్ అవతరించబడింది: "ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాని పూర్తిచేశాను. ఇంకా, ఇంస్లాంను మీ ధర్మంగా సమ్మతించి ఆమోదించాను"[1]

ఆ తరువాత దైవప్రవక్త(స.అ) ప్రతీ ఒక్కరికి అలీ(స.అ) చేతులపై బైఅత్ చేసి శుభాకాంక్షలు తెలియపరచమని ఆదేశించారు. వారిలో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ కూడా ఉన్నారు, వారు ఇలా అన్నారు: "భళా అబూతాలిబ్ కుమారా! ఈ రోజు నుండి మీరు విశ్వసించిన పురుషులకు మరియు స్త్రీలకు మౌలా(స్వామి)గా నిశ్చయించబడ్డారు!"

1. ఖుర్ఆన్: మాయిదహ్5:3.

## దైవప్రవక్త(స.అ) ఎవరినైనా ఉత్తరాధికారిగా నియమించారా?

ఒకవ్యక్తి ఈ గదీరె ఖుమ్ సంఘటన విని జీర్ణించుకోలేక దైవప్రవక్త(స.అ) వద్దకు వచ్చి ఇలా అన్నాడు: మీరు మాకు అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు మరియు మీరు అల్లాహ్ యొక్క ప్రవక్త అని అన్నారు, మేము మీ మాటను స్వీకరించాము. మీరు రోజుకు ఐదు సార్లు నమాజ్ చేయమని ఆదేశించారు, మేము మీకు విధేయత చూపాము. మీరు రమజాన్ మాసంలో ఉపవాస దీక్షను పాటించమన్నారు, మేము మీ పట్ల విధేయతను చూపాము. మీరు హజ్ కోసం మక్కా వెళ్ళమని ఆదేశించారు, మేము విశ్వసించాము. కాని మీరు వాటిన్నింటి ద్వార సంతృప్తి చెందలేదు, ఇక ఇప్పుడు మీ పినతండ్రి కుమారుడి చేయిని ఎత్తి "నేనెవరికైతే మౌలా(స్వామి)నో, వారికి అలీ మౌలా(స్వామి)!!... అని మాపై మౌలా(స్వామి)గా నిర్ధారించేశారు. ఈ కొత్త ఆదేశం మీ తరపు నుంచా లేక అల్లాహ్ తరపు నుంచా?". దైవప్రవక్త(స.అ) ఇలా సమాధానమిచ్చారు: ఆ అద్వితీయుడైన అల్లాహ్ సాక్షిగా, ఇది అల్లాహ్ జల్లజలాలుహు తరపు నుంచే. ఈ సమాధానం విన్న తరువాత ఆ వ్యక్తి తిరిగి తన ఒంటె వైపుకు వెళ్తూ ఇలా అన్నాడు: ఓ ప్రభూ! ముహమ్మద్ చెప్పిందే సత్యమైతే నాపై ఆకాశం నుండి రాళ్లు కురిపించు మరియు కఠినమైన శిక్షకు గురి చేయి. అతడు తన ఒంటె వరకు చేరక ముందే అల్లాహ్ ఆకాశం నుండి రాయిని పంపాడు అది అతడి తలను చీల్చుతూ అతడి శరీరంలో దిగిపోయింది, అతడు అక్కడిక్కడే మరణించాడు. ఆ సమయంలో అల్లాహ్ తబారక్ వ తఆలా ఈ ఆయతులను అవతరింపజేశాడు: "అడిగేవాడొకడు తప్పకుండా రానున్న శిక్షను గురించి అడిగాడు. అది అవిశ్వాసుల పై (రానున్నది). దానిని తప్పించే వాడెవ్వడూ లేడు. అది (ఆ శిక్ష) సోపానాలకు యజమాని అయిన అల్లాహ్ తరపున సంభవిస్తుంది.[1]

1. ఖుర్ఆన్: మఆరిజ్ 70:1-3.

### అహ్లెసున్నత్ ఉలమాలు ఈ సంఘటనను సరైనదని నమ్ముతారా?

ఈ సంఘటనను సంక్షిప్తంగా మరియు వివరంగా ఉల్లేఖించిన అహ్లెసున్నత్ యొక్క ప్రముఖుల సంఖ్య చాలా ఆశ్చర్యకరమైనది! హిజ్రీ మొదటి శతాబ్దం నుంచి 14వ శతాబ్దం వరకు, క్రీస్తు శకం 7వ శతాబ్దం నుంచి 20వ శతాబ్దం వరకు 110 గౌరవనీయులైన సహాబీయులు, 84 తాబేయీన్లు మరియు వందలాది ఇస్లామీయ ప్రపంచ ఉలమాలు ఈ సంఘటనను ఉల్లేఖించారు. ఈ సంఖ్య మరియు లెక్కలు కేవలం అహ్లేసున్నత్ ఉలమాల వద్ద భద్రపరచబడి ఉన్న రివాయతుల రావీయుల సంఖ్య మాత్రమే.

వాటన్నింటి నుండి సంక్షిప్తంగా కొన్నింటిని క్రింద వివరించం జరిగింది. వీరిలో చాలా శాతం ఉలమాలు కేవలం దైవప్రవక్త(స.అ) చరిత్రాత్మకమైన ఆ ప్రచారాన్ని ఉల్లేఖించడమే కాకుండా దానిని మాన్యతమైనదిగా భావిస్తారు:

1. అల్ హాకిమ్ అల్ నైషాపూరీ, అల్ ముస్తద్రక్ అలస్ సహీహైన్, (బీరూత్) భగం3, పేజీ109-110, 533, 148,133. స్పష్టంగా ఈ హదీస్ ను అల్ బూఖారీ మరియు ముస్లిం ప్రమాణం ప్రకారం సరైనదిగా నిర్ధారించారు. అల్ జహబీ దాన్ని సమ్మతించారు.

2. అల్ తిర్మిజీ, సునన్, (మిస్ర్) భాగం5, పేజీ633.

3. ఇబ్నె మాజహ్, సునన్, (మిస్ర్1952), భాగం1, పేజీ45.

4. ఇబ్నె హజర్ అల్ అస్ఖలానీ, ఫత్హుల్ బారీ ఫీ షర్హి సహీహ్ అల్ బుఖారీ, (బీరూత్1988) భాగం7, పేజీ61.

5. అల్ ఐనీ, ఉమ్దతుల్ ఖారీ షర్హు సహీహ్ అల్ బుఖాహీ, భాగం8, పేజీ584.

6. ఇబ్నె అల్ అసీర్, జామిఉల్ ఉసూల్, 2271, సంఖ్య65.

7. జలాలుద్దీన్ అల్ సీవ్తీ, అల్ దురరుల్ మన్సూర్, భాగం2, పేజీ259, 298

8. ఫఖ్రుద్దీన్ అల్ రాజీ, తఫ్సీర్ అల్ కబీర్, (బీరూత్1981) భాగం11, పేజీ53

9. ఇబ్నె కసీర్, తఫ్సీరు అల్ ఖుర్ఆనిల్ అజీమ్, (బీరూత్), భాగం2, పేజీ14

10. అల్ వాహిదీ, అస్బాబున్ నుజూల్, పేజీ164

11. ఇబ్నె అల్ అసీర్, ఉస్దుల్ గాబహ్ ఫీ మఅరిఫతిస్ సహాబహ్, (మిస్ర్) భాగం3, పేజీ92

12. ఇబ్నె హజర్ అల్ అస్ఖలానీ, తహ్జీబ్ అల్ తహ్జీబ్, (హైదరాబాద్1325), భాగం7, పేజీ339

13. ఇబ్నె కసీర్, అల్ బిదాయహ్ వన్ నిహాయహ్, (మిస్ర్ 1932), భాగం7, పేజీ340, భాగం5, పేజీ213

14. అల్ తహావీ, ముష్కిలుల్ ఆసార్, (హైదరాబాద్1915), భాగం2, పేజీ308-309

15. నూరుద్దీన్, అల్ హలబీ అల్ షాఫెయీ, అల్ సీరతుల్ హలబియ్యహ్, భాగం3, పేజీ337

16. అల్ జర్ఖానీ, షర్హుల్ మవాహిబి అల్ లదునియ్యహ్, భాగం7, పేజీ13

**కానీ మౌలా పదానికి అర్ధం మిత్రుడు అని కాదా?**

అనప్పటికీ ప్రతీ కాలంలో మరియు అన్ని అభిప్రాయాలతో సంబంధం కలిగి ఉన్న అహ్లె సున్నత్ ఉలమాల యొక్క పెద్ద సంఖ్య ఈ సంఘటనకు సంబంధించిన దైవప్రవక్త(స.అ) యొక్క చారిత్రాత్మికమైన పదాలను సమ్మతించింది, ఈ సంఘటన మరియు దైవప్రవక్త(స.అ) మరణాంతరం సంభవించిన సంఘటనల మధ్య అనుకూలతను సృష్టించడం వారికి చాలా కష్టం. ఆ పరిస్థితుల వివరణ ఈ

సంక్షిప్త రచనలో వివరించలేము, కాని ఒక గమనార్హ అంశం ఉంది, అదేమిటంటే దైవప్రవక్త(స.అ) ఉద్దేశం కేవల అలీ(అ.స) ను ముస్లిముల మిత్రుడు మరియు సహాయకుడు అని నిశ్చయించడమే! అని చాలా ఉలమాలు వ్యాజించారు.

కాని ఈ సంఘటనకు ఎన్నో భావాలున్నాయి వాటి ద్వార స్పష్టమైయ్యే విషయ మేమిటంటే దీని విలువ కేవలం మిత్రుడని చేసే ప్రచారం కన్నా చాలా ఎక్కువ. ఖుర్ఆన్ యొక్క వివిధ ఆయతుల అవతరణ, ముస్లిముల ఒకపెద్ద సమ్మేళనం, దైవప్రవక్త(స.అ) అంతిమదినాలు, సాహిబుల్ అమ్ర్ గా దైవప్రవక్త(స.అ) ప్రజలపై వారికి మించి హక్కు కలిగి ఉండడాన్ని మరియు వారి ఉత్తమత్వాన్ని ప్రజలు అంగీకరించడం, ప్రచారం తరువాత ఇమామ్ అలీ(అ.స) చేతుల పై బైఅత, ఆ తరువాత ఉమర్ బిన్ ఖత్తాబ్ యొక్క శుభాకాంక్షలు తెలియపరచడం, ఇవే కాకుండా మరెన్నో విషయాలున్నాయి వాటిని ఇక్కడ ఈ సంక్షిప్త రచనలో వివరించడం అసాధ్యం, వీటన్నింటి ద్వార స్పష్టమైయ్యే యదార్థమేమిటేంటే "ఇది దైవప్రవక్త(స.అ) యొక్క ఉత్తరాధికారి నిశ్చయించబడిన వేడుక".

దైవప్రవక్త(స.అ) మరణాంతరం "మౌలా" అన్న పదం అధికారం మరియు నాయకత్వం అనే అర్థాలలోనే ఉపయోగించబడేదని మరియు రాజ్యాధికారం మరియు పరిపాలన అర్థాలూ అందులో ఉన్నాయని, కూడా స్పష్టమైన విషయాలే.

**చివరి మాట:**

ఒకవేళ ఇప్పటికి కూడా ఈ ప్రచారం యొక్క చారిత్రాత్మక ప్రాముఖ్యత మరియు దాన్ని దాచిపెట్టే ప్రయత్నాలలో ఇంకా సందేహాలు గనక మిగిలి ఉంటే ఈ క్రింది రచనను చివరి మాటగా ప్రదర్శిస్తున్నాము.

గదీరె ఖుమ్ యొక్క సంఘటన సంభవించిన చాలా కాలం తరువాత ఇమామ్ అలీ(స.అ) తన ఖిలాఫత్ పదవీ కాలంలో దైవప్రవక్త(స.అ) సహాబీ అయిన అనస్

## దైవప్రవక్త(స.అ) ఎవరినైనా ఉత్తరాధికారిగా నియమించారా?

ఇబ్నె మాలిక్ తో ఇలా అడిగారు: గదీర్ రోజున దైవప్రవక్త(స.అ) నుండి విన్నదాని పై నీవు నిలబడి ఎందుకని సాక్ష్యం ఇవ్వడం లేదు? అప్పుడు అనస్ ఇలా సమాధానమిచ్చాడు: ఓ అమీరుల్ మొమినీన్! నా వయసు పెరిగింది, నేను వృద్ధుడైపోయాను, నాకు గుర్తు లేదు. అప్పుడు అలీ(అ.స) ఇలా అన్నారు: ఒకవేళ నీవు తెలిసి యదార్థాన్ని దాచిపెడుతున్నట్లైతే అల్లాహ్ నీ ముఖం పై తెల్లటి మచ్చలు సృష్టించుగాక (తెల్ల కృష్టి), వాటిని నీ తలపాగ కూడా కప్పిపెట్టకూడదు. అనస్ ముఖం పై అక్కడ నుండి లేవక ముందే తెల్లటి మచ్చలు వచ్చాయి.[1]

గదీరె ఖుమ్ సంఘటన గురించి వివరంగా తెలుసుకోవడం కోసం చూడండి:

http://www.al-islam.org/ghadir/

1. ఇబ్నె ఖుతైబహ్ అల్ దైనూరీ, కితాబుల్ మఆరిఫ్, (మిస్ర్1353హి), పేజీ251; అహ్మద్ ఇబ్నె హంబల్, అల్ ముస్నద్, భాగం1, పేజీ119; అబూ నయీమ్ అల్ ఇస్ఫెహానీ, హిల్యతుల్ ఔలియా, (బీరూత్1988), భాగం5, పేజీ27; నూరుద్దీన్ అల్ హలబీ అల్ షాఫెయీ, అల్ సీరతుల్ హలబియహ్, భాగం3, పేజీ336; అల్ ముత్తఖీ అల్ హిందీ, కన్జుల్ ఉమ్మాల్(హలబ్1969-84), భాగం13, పేజీ131.

**ఖుర్ఆన్:**

**“అల్లాహ్ త్రాడును అందరూ కలసి గట్టిగా పట్టుకోండి. చీలిపోకండి”.**[1]

# ఎందుకని షియా అన్న పేరు ?

షియా పదం ఒకపేరు. దీనిని దైవప్రవక్త(స.అ) యొక్క అహ్లెబైత్(అ.స)కు చెందిన ఇమాములను విశ్వసించే ముస్లిములు ఉపయోగిస్తారు. దీనిని ఉపయోగించడం వెనక వర్గాలుగా చీల్చడం లేదా ముస్లిములలో వ్యతిరేకత భావం వ్యాపించడం లాంటి ఉద్దేశం ఏమాత్రం లేదు. దీన్ని ఉపయోగించడానికి కారణం ఈ పదం ఖుర్ఆన్ మజీద్‌లో ఉంది, దైవప్రవక్త(స.అ) ఈ పదాన్ని ఉపయోగించారు, మనుపటి ముస్లిములు ఈ పదాన్ని సున్నీ మరియు సలఫీ లాంటి(కొత్త) పదాలు రాక ముందే ఉపయోగించారు.

**షియా ఖుర్ఆన్ లో:**

షియా పదం యొక్క అర్థం “పైరవీ చేయువారు” లేదా “ఒక సమూహానికి చెందిన సభ్యులు”. అల్లాహ్ ఖుర్ఆన్‌లో తన దాసులలో సజ్జనులైన వారి గురించి ప్రవచించాడు; వారు మరో సజ్జనులైనవారి షియాలు, అనీ.

1. ఖుర్ఆన్: నిసా3:103.

మరియు "ఇబ్రాహీమ్(అ.స) వారి(నూహ్) యొక్క షియా(అనుచరుల)నుండి".[1]

"నగరవాసులు ఏమరుపాటులో ఉన్న సమయంలో మూసా నగరంలోకి వచ్చారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు దెబ్బలాడుకోవటం చూశారు. వారిలో ఒకతను తన అనుచరుడు(షియా), ఇంకొకతను శత్రు వర్గానికి చెందినవాడు. తన అనుచరుడైన(షియా) వ్యక్తి, శత్రువర్గానికి చెందినవానికి వ్యతిరేకంగా తనకు సహాయపడమని మూసాను పిలిచాడు".[2]

ఈ విధంగా చూసుకున్నట్లైతే "షియా" అన్న పదం సమ్మతమైన ఒక పేరు. అల్లాహ్ ఆ పేరు ద్వార తన గొప్ప గొప్ప మరియు మర్యాదగల ప్రవక్త మరియు వారి మంచి పైరవీ కారులను ఖుర్ఆన్ లో గుర్తుచేశాడు. కాని అదే ఒకవేళ ఎవరైనా అల్లాహ్ ఆదేశాలను ధిక్కరించి లేదా ఒక దుర్మార్గుడి యొక్క షియా(పైరవీకారుడు) అయితే అతడు ఏ దుర్మార్గుడిని అనుచరించాడో వాడికి పట్టిన గతి ఇతడికి కూడా పడుతుంది. ఖుర్ఆన్ లో ఇలా ఉంది; అంతిమదినాన జనం గుంపులు గుంపులుగా వస్తారు, ప్రతీ గుంపు ముందు వాళ్ళ నాయకుడు ఉంటాడు.

ఆయత్: "ఆ రోజు(తీర్పు దినాన) మేము ప్రతి మానవ సముదాయాన్నీ దాని నాయకుని సమేతంగా పిలుస్తాము".[3]

ప్రళయదినాన ప్రతీ షియా(అనుచరుల) సమూహం యొక్క పరిణామం వారు అనుచరించిన ఇమామ్ యొక్క పరిణామంతో ముడిపడి ఉంటుంది. అల్లాహ్ ఖుర్ఆన్‌లో రెండు రకాల ఇమామ్(నాయకుడు)ల గురించి ప్రస్తావించాడు:

1. ఖుర్ఆన్: సాఫాత్37:83.

2. ఖుర్ఆన్: ఖసస్28:15.

3. ఖుర్ఆన్: ఇస్రా17:71.

## ఎందుకని షియా అన్న పేరు?

"మేము వాళ్ళను నరకం వైపునకు పిలిచే నాయకులుగా చేశాము. ప్రళయ దినాన వారు ఏ సహాయానికీ నోచుకోరు. మేము ఈ ప్రపంచంలో కూడా వారి వెనుక శాపాన్ని తగిలించాము. ప్రళయ దినాన కూడా వారు దౌర్భాగ్యుల జాబితాలో చేర్తారు.[1]

మరోవైపు ఖుర్ఆన్ లో అల్లాహ్ మానవ సమాజానికి నాయకులుగా నియమించిన ఇమాముల ప్రస్తావన ఉంది:

"మరి వారు సహన స్థయిర్యాలను కనబరచినప్పుడు, మా ఆదేశానుసారం జనులకు మార్గదర్శకత్వం వహించే నాయకులను వారిలో చేశాము. వారు మా ఆయతులపై దృఢ విశ్వాసం కలిగి ఉండేవారు".[2]

నిస్సందేహంగా ఇలాంటి ఇమాముల నిజమైన అనుచరులే ప్రళయదినాన విజయవంతులుగా నిలుస్తారు.

**షియా హదీస్ లో:**

ఇస్లామీయ చరిత్రలో షియా అన్న పదం ప్రత్యేకంగా ఇమామ్ అలీ(అ.స) యొక్క అనుచరులు మరియు పైరవీకారుల కొరకు ఉపయోగించబడింది. ఈ పదం తరువాత కాలంలో కనిపెట్టబడినది కాదు, దానిని అందరి కంటే ముందు ఉపయోగించిన వ్యక్తి, దైవప్రవక్త(స.అ). ఖుర్ఆన్ యొక్క ఈ ఆయత్ అవతరింపబడినప్పుడు.

"విశ్వసించి, సత్కార్యాలు చేసినవారు; నిశ్చయంగా సృష్టిలో వారే అందరికన్నా ఉత్తములు.[3]

1. ఖుర్ఆన్: ఖసస్8:41,42.

2. ఖుర్ఆన్: సజ్దహ్32:24.

3. ఖుర్ఆన్: బయ్యినహ్98:7.

## ఎందుకని షియా అన్న పేరు?

దైవప్రవక్త(స.అ) అలీ(అ.స)తో ఇలా అన్నారు: ఇది నీ మరియు నీ షియా కోసం. ఇంకా ఇలా అన్నారు: నా ప్రాణాలు ఎవరి గుప్పెట్లో ఉన్నాయో ఆ అల్లాహ్ సాక్షిగా, ప్రళయదినాన ఇతడు(అలీ) మరియు ఇతడి షియాలు విముక్తి చెందినవారై ఉంటారు.[1]

దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: ఓ అలీ(అ.స) నీవు మరియు నీ షియాలు ప్రళయదినాన అల్లాహ్ ముందుకు వస్తారు, ఆ సమయంలో వారు అల్లాహ్ పట్ల మరియు అల్లాహ్ వారి పట్ల సమ్మతాభావం కలిగి ఉంటారు మరియు నీ శత్రువులు ఆగ్రహానికి గురి అయి మరియు విరిచిన మెడలతో వస్తారు.[2]

దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: "ఓ అలీ(అ.స) ఆనందించండి, నిస్సందేహంగా నీవు మరియు నీ షియాలు స్వర్గంలో ఉంటారు".[3]

**కానీ దైవప్రవక్త(స.అ) ఎలా వర్గాలకు సంబంధించిన పదాలు ఉపయోగించగలరూ!?**

---

1. జలాలుద్దీన్ అల్ సీవ్తీ, తఫ్సీరు అల్ దురరిల్ మన్సూర్, (మిస్ర్) భాగం6, పేజీ379; ఇబ్ను జరీర్ అల్ తబరీ, తఫ్సీరు జామి అల్ బయాన్, (మిస్ర్) భాగం33, పేజీ146; ఇబ్నె అసాకిర్, తారీఖు దమిష్ఖ్, భాగం2, పేజీ333, 271; ఇబ్నె హజర్ అల్ హైసమీ, అల్ సవాయిఖుల్ ముహ్రిఖహ్, మిస్ర్, బాబ్11, భాగం1, పేజీ246-247.
2. ఇబ్నె అల్ అసీర్, అల్ నిహాయహ్ ఫీ గరీబుల్ హదీస్, (బీరూత్,1399) భాగం4, పేజీ106; అల్ తబరానీ, అల్ మఅజమ్ అల్ కబీర్, భాగం1, పేజీ319; అల్ హైసమీ, ముజ్మఉ అల్ జవాయిద్, భాగం9, సంఖ్య14168.
3. అహ్మద్ ఇబ్నె హంబల్, ఫజాయిల్ అల్ సహాబహ్(బీరూత్), భాగం2, పేజీ655; అబూ నయీమ్ అల్ ఇస్ఫిహానీ, హిల్యతుల్ ఔలియా, భాగం4, పేజీ329; అల్ ఖతీబ్ అల్ బగ్దాదీ, తారీఖు బగ్దాదీ, (బీరూత్) భాగం12, పేజీ289; అల్ తబరానీ, అల్ ముఅజముల్ కబీర్, భాగం1, పేజీ319; అల్ హైసమీ, మజ్మఉ అల్ జవాయిద్, భాగం10, పేజీ21-22; ఇబ్నె అల్ అసాకిర్, తారీఖు దమిష్ఖ్, భాగం42, పేజీ331,332; ఇబ్నె హజర్ అల్ హైసమీ, అల్ సవాయిఖుల్ ముహ్రిఖహ్(మిస్ర్), బాబ్11, భాగం1, పేజీ247.

## ఎందుకని షియా అన్న పేరు?

హ్రజత్ ఇబ్రాహీమ్ ఖలీలుల్లాహ్(అ.స) విభేదాలను ఇష్టపడతారా? ఇదే మాట హ్రజత్ నూస్(అ.స) మరియు హ్రజత్ మూసా(అ.స)ల గురించి చెప్పగలమా?. ఒకవేళ షియా పదం విభేదాలకు మరియు స్పర్ధలకు గురిచేసే పదం అయితే అల్లాహ్ తాను ఎన్నుకున్న ప్రముఖ ప్రవక్తల కొరకు ఉపయోగించేవాడు కాదు అలాగే హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా(స.అ) షియాలను ప్రశంసించేవారు కాదు. ఈ విషయాన్ని గమనించాల్సనవరసం ఉంది; దైవప్రవక్త(స.అ) లక్ష్యం ముస్లిములను వర్గాలలో విభజించడం కాదు. వారు(స.అ) తన జీవితకాలంలోనే తన ఉత్తరాధికారి అయిన హ్రజత్ అలీ(అ.స) పట్ల విధేయత చూపండి, అని అన్నారు మరియు తన తరువాత వారిని తన ఉత్తరాధికారిగా మరియు ఖలీఫాగా నియమించారు. దురదృష్టమేమిటంటే వారి(స.అ) ఆదేశాలపై అమలు చేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉండింది, మరి ఆ పైరవీకారులు “షియాయానే అలీ(అ.స)” అనే పేరుతో పిలవబడ్డారు. ఆ సమూహం అన్యాయం మరియు దౌర్జన్యానికి గురి చేయబడింది మరియు దైవప్రవక్త(స.అ) తరువాత వారు ఆ అన్యాయం మరియు కష్టాలను సహిస్తూనే ఉన్నారు. ఒకవేళ ముస్లిములందరూ దైవప్రవక్త(స.అ) ఆదేశాన్ని అనుసరించి ఉంటే ఈరోజు ఇస్లాంలో వర్గం లేదా సమూహం ఉండేదికాదు. ఒక హదీస్ లో దైవప్రవక్త(స.అ) ఇలా ప్రవచించారు: “నా తరువాత త్వరలోనే మీ మధ్య ద్వేషం మరియు మోసాలు తలెత్తుతాయి. అలాంటి పరిస్థితి వస్తే వెళ్ళి అలీ(అ.స)ని వెతకండి ఎందుకంటే అలీ(అ.స) సత్యాన్ని అసత్యం నుండి వేరు చేయగలరు”.[1]

మొదట్లో ఖుర్ఆన్ నుండి ప్రదర్శించిన ఆయత్ గురించి అహ్లెసున్నత్ ఉలమాలు దైవప్రవక్త(స.అ) అహ్లెబైత్(అ.స)కు చెందిన ఇమాముల నుండి ఆరవ ఇమామ్ హ్రజత్ ఇమామ్ జాఫరె సాదిఖ్(అ.స) రివాయత్‌ను ఉల్లేఖించారు: “మేము

1. ముత్తఖీ అల్ హిందీ, కన్జుల్ ఉమ్మాల్, (ముల్తాన్), భాగం2, పేజీ612, సంఖ్య32964.

## ఎందుకని షియా అన్న పేరు?

అల్లాహ్ యొక్క త్రాడు, దేని గురించి అయితే అల్లాహ్ ఇలా ప్రవచించాడో: అల్లాహ్ త్రాడును అందరూ కలసి గట్టిగా పట్టుకోండి. చీలిపోకండి.(అల్ ఖుర్ఆన్, 3:103).[1]

ఈ విధంగా చూసుకున్నట్లైతే అల్లాహ్ వర్గాల విభజనను తిరస్కరించింది, అల్లాహ్ త్రాడును విడిచినవారి గురించి, దానిని గట్టిగా పట్టుకున్నవారి గురించి కాదు.

సారాంశమేమిటంటే, షియా అన్న పదం ఖుర్ఆన్‌లో అల్లాహ్ యొక్క గొప్ప దాసుల కొరకు మరియు దైవప్రవక్త(స.అ) హదీసులలో హజ్రత్ అలీ(అ.స) యొక్క మిత్రుల కొరకు ఉపయోగించబడింది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త(స.అ) తరఫు నుంచి నిర్ధారించబడ్డ ఇమామ్‌ను అనుచరించేవారి వర్గం ఎటువంటి వైరానికి గురికాకుండా సురక్షితంగా ఉంది. వారు స్వర్గ శుభవార్త పొందినవారు, అల్లాహ్ త్రాడును గట్టిగా పట్టుకొని ఉన్నారు.

సత్యధర్మం గురించి ఇంకా తెలుసుకోవడం కోసం చూడండి:

http://www.al-islam.org/faq

1. అల్ సఅలబీ, అల్ తఫ్సీర్ అల్ కబీర్, సూరహ్3, ఆయత్103 యొక్క వ్యాఖ్యానంలో; ఇబ్నె హజర్ అల్ హైసమీ, అల్ సవాయిఖుల్ ముహ్రఖహ్, (మిస్ర్) బాబ్11, భాగం1, పేజీ233.